ఆదివారం 20 అక్టోబర్ 2024

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

### ఎలిమెంటరీ స్కూలులో మంత్రి లోకేష్ ఆకస్మిక తనిఖీ

- అంగన్వాడీ పిల్లలతో సరదాగా గడిపిన మంత్రి

5

### డ్రోన్ సమ్మిట్‌కు చురుగ్గా సన్నాహాలు

- పున్నమి ఘాట్ వద్ద మెగా డ్రోన్ షో ఏర్పాట్లపై అధికారుల పరిశీలన

6

# అమరావతికి మళ్లీ ప్రాణప్రతిష్ఠ

- రాజధాని.. ఓ సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు
- రూ.లక్ష కోట్లన్నది వైసీపీ చెప్పే అబద్ధం
- విశాఖను ఆర్థిక రాజధానిగా చేస్తాం
- రాష్ట్రాభివృద్ధి కోసమే విజన్ 2047
- 420 బ్యాచ్‌లకు నా విజన్ అర్థంకాదు
- కర్నూలుకు హైకోర్టు బెంచ్
- పరిశ్రమలు ఏర్పాటుతో సీమ అభివృద్ధి
- రాష్ట్రంలో నదులను అనుసంధానిస్తా..
- ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టీకరణ
- రాజధాని నిర్మాణ పనులకు సీఎం శ్రీకారం



2 లో

ఈ పవిత్రమైన పుణ్యభూమిని శక్తి కాపాడింది. నాడు సాక్షాత్తూ ప్రధాన మంత్రితో అమరావతి రాజధానికి శంకు స్థాపన చేశాం. అన్నిదేవా లయాల నుంచి పవిత్ర జలాలు, మట్టి తెచ్చి పునీతం చేశాం. మన యజ్ఞాన్ని మధ్యలోవున్న రాక్షసులు భగ్నం చేశారు. అందుకే -ఇప్పుడు అమరావతి రాజధానికి మళ్లీ ప్రాణ ప్రతిష్ట చేశాం. రాష్ట్రానికి మధ్యలో ఉండే ప్రాంతం -అమరావతి. ఒక రాష్ట్రం, ఒక రాజధాని అని... రాష్ట్రంలో ప్రతిచోటా చెప్పా, విశాఖ, కర్నూలు వాసులతో ఒప్పించాను. విశాఖను ఆర్థిక రాజధానిగా చేస్తామని ఆనాడే చెప్పాం. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తాం. పరిశ్రమలు ఏర్పాటు చేసి సీమను అభివృద్ధి చేస్తాం.

- ముఖ్యమంత్రి చంద్రబాబు

## లోకేష్ మా పాలిట దేవుడయ్యా!

- మా కొడుకుని మా చెంతకు చేర్చారు
- మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన దంపతులు
- ప్రజల సకల సమస్యల పరిష్కార వేదికగా మంత్రి నారా లోకేష్ ప్రజా దర్బార్

- వివరాలు 5 లో..

వర్షాలకు పంట నష్టపోయిన

## ప్రతి రైతును ఆదుకుంటాం

- మంత్రి డోలా భరోసా
- ప్రకాశం జిల్లాలో రూ.400 కోట్ల పంట నష్టం అంచనా
- దర్శి, మార్కాపురం నియోజకవర్గాల్లో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన మంత్రి



7

- వివరాలు 7 లో..

దివ్యాంగులనూ మోసం చేసిన

## జగన్‌రెడ్డి ప్రభుత్వం

- హార్టికల్చర్ యూనివర్సిటీలో వైసీపీ అనుకూలురుకే ఉద్యోగాలు
- కర్నూలు జిల్లా ఎమ్మిగనూరుకు చెందిన నరేష్ ఆవేదన
- ప్రజావినతుల కార్యక్రమంలో వైసీపీ నిర్వాకాలపై ఫిర్యాదులు
- బొల్లా బ్రహ్మనాయుడి అనుచరుల దందా.. జేసీబీతో ఇల్లు ధ్వంసం
- టీడీపీ ఏజెంట్‌గా కూర్చున్నందుకు బిల్లులు ఇవ్వకుండా ఆపేశారు
- వల్లభనేని అనుచరులు రాత్రికి రాత్రే వరి పంటను కోసుకెళ్లారు

8

ఇబ్బందుల్లో ఉన్నాం..

## ఆదుకోండి

- మంత్రి నారా లోకేష్‌కు మొరపెట్టుకున్న జనం
- విశాఖలో మంత్రి లోకేష్ 45వ రోజు ప్రజాదర్బార్
- ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి అర్జీలు స్వీకరించిన మంత్రి



- వివరాలు 4 లో..

పబ్లిక్ లైబ్రరీల పర్యవేక్షణకు

## ప్రత్యేకాధికారి

- మంత్రి నారా లోకేష్ నిర్ణయం
- విశాఖలో ప్రాంతీయ గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ

- వివరాలు 5 లో..

జీవో 117 రద్దుతో

## లోకేష్ మాట నిలుపుకున్నారు

- విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తున్నారు
- జగన్‌రెడ్డి బుర్ర తక్కువ పనులతో విద్యావ్యవస్థ నాశనం
- టీడీపీ నాయకురాలు, మాజీ మంత్రి పీతల సుజాత

7



రాష్ట్రంలో పారదర్శకంగా

## ఉచిత ఇసుక విధానం

- సీనరేజీతో వచ్చే రూ.264 కోట్లను కూడా రద్దు చేశాం
- మద్యం షాపుల్లో నిబంధనలు ఉల్లంఘించకుండా చర్యలు
- రిటైర్డ్ జడ్జితో టెండరు కమిటీ వేసి ధరలను నిర్ణయిస్తాం
- ఐదేళ్లు ఇసుక, మద్యంలో దోపిడీ చేసి జగన్‌రెడ్డి నీతి కబుర్లా?
- అక్రమ తవ్వకాలతో ఇసుకలో వెయ్యి కోట్లు దోచుకున్నారు
- మీ ప్యాలెస్‌కు ఆదాయమే తప్ప రాష్ట్రానికి ప్రయోజనం లేదు
- గనులు భూగర్భ వనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర



6

చైతన్యరథం

- రాజధాని.. ఓ సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు
- రూ.లక్ష కోట్లన్నది వైసీపీ చెప్పే అబద్ధం
- విశాఖను ఆర్థిక రాజధానిగా చేస్తాం
- రాష్ట్రాభివృద్ధి కోసమే విజన్ 2047
- 420 బ్యాచ్‌లకు నా విజన్ అర్థంకాదు
- కర్నూలుకు హైకోర్టు బెంచ్
- పరిశ్రమలు ఏర్పాటుతో సీమ అభివృద్ధి
- రాష్ట్రంలో నదులను అనుసంధానిస్తా..
- ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టీకరణ
- రాజధాని నిర్మాణ పనులకు సీఎం శ్రీకారం

# అమరావతికి మళ్లీ ప్రాణప్రతిష్ఠ

> ఈ పవిత్రమైన పుణ్యభూమిని శక్తే కాపాడింది. నాడు సాక్షాత్తూ ప్రధాన మంత్రితో అమరావతి రాజధానికి శంకుస్థాపన చేశాం. అన్ని దేవాలయాల నుంచి పవిత్ర జలాలు, మట్టి తెచ్చి పునీతం చేశాం. మన యజ్ఞాన్ని మధ్యలోవున్న రాక్షసులు భగ్నం చేశారు. అందుకే -ఇప్పుడు అమరావతి రాజధానికి మళ్లీ ప్రాణ ప్రతిష్ఠ చేశాం. రాష్ట్రానికి మధ్యలో ఉండే ప్రాంతం -అమరావతి. ఒక రాష్ట్రం, ఒక రాజధాని అని... రాష్ట్రంలో ప్రతిచోటా చెప్పా విశాఖ, కర్నూలు వాసులతో ఒప్పించాను. విశాఖను ఆర్థిక రాజధానిగా చేస్తామని ఆనాడే చెప్పాం. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తాం. పరిశ్రమలు ఏర్పాటు చేసి సీమను అభివృద్ధి చేస్తాం.
>
> - ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు




అమరావతి (చైతన్యరథం): 'అమరావతి రాజధానికి మళ్లీ ప్రాణప్రతిష్ఠ చేశాం. వారసత్వంగా వచ్చిన భూము లను భవిష్యత్ తరాల కోసం ఇచ్చేందుకు రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు, అమరావతి నిర్మాణం కోసం నేను ఒక్క పిలుపిస్తే 34,241 ఎకరాలను 29,881 మంది రైతులిచ్చారు. ప్రపంచం లోనే నెంబ ర్‌వన్ ల్యాండ్ పూలింగ్ చేసిన ఘనత మనదే. రాష్ట్రం కోసం రైతులు భూములు ఇస్తే, గడిచిన ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులు పెట్టింది. రాణీరుద్రమలా ఇక్కడి మహిళలు పోరాడారు. మీరు పడిన కష్టాలు చూశాను. నేను కూడా జోలెపట్టి మీ కోసం పోరాడాను. అమరా వతి రైతులను గత ప్రభుత్వం అడుగడుగునా అణగ దొక్కింది. న్యాయస్థానం నుంచి దేవస్థానం కార్యక్రమం చేపడితే అన్నం తిన్నివ్వలేదు. అడగడుగునా వేధించారు. ఈ పవిత్రమైన పుణ్యభూమిని శక్తే కాపాడింది. నాడు సాక్షాత్తూ ప్రధాన మంత్రితో శంకుస్థాపన చేశాం. అన్ని దేవాలయాల నుంచి పవిత్ర జలాలు, మట్టి తెచ్చి ఇక్కడ శంకుస్థాపన చేసి పునీతం చేశాం. ఎంతమంది రాక్షసులు వచ్చినా అమరావతిని కాపాడిన చరిత్ర రైతులదే' నని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతి రాజధానిలో నిర్మాణ పనులు ముఖ్యమంత్రి శనివారం పున:ప్రారంభించారు. రాయపూడి వద్ద జీ ప్లస్ 7 విధానంలో నిర్మించ తలపెట్టిన సీఆర్డీయే కార్యాల యం గత ప్రభుత్వంలో నిలిచిపోయింది. దాని నిర్మాణ పూర్తి చేసేందుకు పనులు ప్రారంభించారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... రాష్ట్ర విభజన సమయంలో కనీసం మనకు రాజధాని కూడా లేదు. ఈ ఆఫీస్‌ను సెక్రటేరియట్‌గా భావించి పని చేశాం. కొత్త రాష్ట్రం అనేక సమస్యలున్నాయి. 16 శాతం లోటు బడ్జెట్‌తో పాలన ప్రారంభించాం. ఉద్యోగులను కూడా హైదరాబాద్ నుండి రెండేళ్లలోనే అమరావతికి తీసుకొచ్చాం. రాళ్లు రప్పలున్న హైదరాబాద్ ప్రాంతంలో సైబరాబాద్ నగరాన్ని నిర్మించాం. దేశంలోనే నెంబర్ సిటీగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాం. ఎవరూ ఊహించని రోజుల్లోనే 8 లైన్ల ఔటర్ రింగ్ రోడ్ నిర్మించాం. శంషాబాద్ ఎయిర్ పోర్టుకు 5వేల ఎకరాలు ఇస్తామంటే విమర్శించారు. ఈనాటి కోసం కాదు భవిష్యత్ కోసమని ఆలోచించాం. ఇప్పుడు అమరావతి లో రూ.160 కోట్లతో జీ ప్లస్ 7 భవనం నిర్మిస్తున్నాం. 121వ రోజున ఈ భవనాన్ని ప్రారంభి స్తాం. అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం. రాష్ట్రానికి మధ్యలో ఉండే ప్రాంతం.. అమరావతి. ఒక రాష్ట్రం, ఒక రాజధాని అని... రాష్ట్రంలో ప్రతిచోటా చెప్పా. విశాఖ ను ఆర్థిక రాజధానిగా చేస్తామని చెప్పాను. అమరావతే రాజధాని అని విశాఖ, కర్నూలు వాసులతో ఒప్పించాను. కర్నూలులో హైకోర్టు బెంచ్, పరిశ్రమలు ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తాం. ఇటీవల మేం మళ్లీ అధికారంలోకి వచ్చేసరికి అప్పులు తప్ప ఏమీ కనిపించలేదు. మీ పిల్లల భవిష్యత్ బాగుండాలి. రైతులకు కౌలు పెండింగ్ నిధులు రూ.170 కోట్లు ఇచ్చాం. రూ.225 కోట్లు త్వరలో ఇస్తాం. భూమిలేని వ్యవసాయ కూలీలకు పెన్షన్ అందిస్తున్నాం' అని అన్నారు.

## లక్ష కోట్లు ఖర్చంటూ తప్పుడు ప్రచారం

'రాజధాని నిర్మాణానికి రూ.లక్ష కోట్లు అవుతాయని.. తమవద్ద డబ్బులేదని ఐదేళ్లపాటు కాలయాపన చేశారు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ మోడల్ సిటీ అని గతంలోనే చెప్పా. హైదరాబాద్‌లో కూడా డబ్బులు ఖర్చు పెట్టలేదు... భూమి ఇచ్చి నీళ్లు ఇచ్చాం. దీంతో అక్కడ సంపద సృష్టి జరిగింది. ప్రభుత్వ డబ్బు అవసరం లేకుండా అమరావతి అభివృద్ధి చేస్తాం. ఉపాధికి కేంద్రం.. పేద ప్రజలకు భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడానికి అమరావతి గని లాంటిది. అలాంటి అమరావతిని పట్టుకుని స్మశానం, ఎడారి, మునిగిపోయిందని మాట్లాడుతున్నారు. చెన్నై, హైదరాబాద్‌లోకి నీళ్లొచ్చాయి. జగన్ కట్టుకున్న యలహంక ప్యాలెస్‌లోకి నీళ్ల వచ్చాయి. ఒకరు చెడిపోవాలని కోరుకుంటే భగవంతుడు కూడా క్షమించడు. అమరావతికి ఎంతో పవిత్రత ఉంది. ఇది దేవతల రాజధాని. కొత్త రాజధానికి అమరావతి పేరు బాగుంటుందని ఆనాడు రామోజీరావు చెప్పారు. అమరావతికి విట్, ఎస్ఆర్ఎం, అమృత్ వర్సిటీలు వచ్చాయి. ఎక్స్ఎల్ఆర్ఐ యూనివర్సిటీ కూడా వస్తుంది. లా స్కూలు ఏర్పాటవుతుంది. దేశంలో టాప్-10 విద్యాసంస్థల బ్రాంచ్‌లు ఇక్కడికి రావాలి. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, అమరావతి మీదుగా బుల్లెట్ రైలు కావాలని కేంద్రాన్ని అడిగా. అమరావతికి రుణమిచ్చేందుకు ప్రపంచ బ్యాంకు అంగీకరించింది. అనుకున్న సమయంలోగా పనులన్నీ పూర్తి చేయాలని కోరుతున్నా. అమరావతిలో నిర్మాణ పనులు జెట్ స్పీడ్‌గా జరుగుతున్నాయి. అమరావతిలో గ్రీన్ ఎనర్జీ మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకుంటాం. ఈవీ స్టేషన్లు ఏర్పాటు చేస్తాం. వాకింగ్ ట్రాక్, సైకిలింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేస్తాం. రాజధానిలో తలపెట్టిన పనులన్నీ మూడేళ్లలో పూర్తి కావాలి. ప్రజలు గెలవాలి. రాష్ట్రం అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చా. మరో రెండువారాల్లో పోలవరం పనులు పునఃప్రారంభమవు తాయి. గత పాలకులు రోడ్లు కూడా తవ్వేశారు' అని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సుందర నగరంగా అమరావతి నిర్మాణం

'వంశధార, గోదావరి, కృష్ణా, పెన్నా నదులను అనుసంధానిస్తాం. 1631 రోజులుపాటు రాజధానిని కాపాడుకోవడం కోసం రైతులు ఉద్యమం చేశారు. విధ్వంసం పోయింది. నిర్మాణం ప్రారంభమైంది. విధ్వంసం శాశ్వతం కాదు. అరాచకం శాశ్వతం కాదు. మనం చేసే మంచి పనులే శాశ్వతం. దేశ చరిత్రలో అమరావతి ఒక్కటే సుందరంగా ఉంటుంది. గత పాలకులు చేసిన విధ్వంసంతో నిలిచిన పనుల వల్ల రూ.7 వేల కోట్లు అదనంగా భారం పడుతోంది. రూ.52 వేల కోట్లతో పనులు ప్రారంభిస్తాం. కేంద్రం రూ.15 వేల కోట్లు అందించేందుకు ముందుకొచ్చింది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఆల్ ఇండియా అధికారులు, న్యాయమూర్తుల కోసం రెసిడెన్షియల్ టవర్స్ పూర్తి చేస్తాం. అనుకున్న సమయానికి నిర్మాణాలు పూర్తి చేస్తాం. 8,603 కి.మీ సీఆర్డీయే, 217 చ.కిమీ పరిధిలో రాజధాని ఉంటుంది. 16.9 చ.కి పరిధిలో కోర్ కేపిటల్ ఉంటుంది. ఇదంతా అభివృద్ధి చేసేందుకు అమరావతి ప్రాంతంలో 183 కి.మీ.తో ఓఆర్ఆర్ వస్తుంది. దేశంలో ఏపీ నెంబర్ వన్‌గా ఉండాలన్నది నా కల. కష్టాలు చూసి పారిపోయేవాడిని కాదు. రాష్ట్రంలో అభివృద్ధిని పట్టాలెక్కిస్తున్నాం. ఇందులో అమరావతిని ప్రారంభించాం. పోలవరం 72 శాతం పూర్తి చేస్తే... వాళ్లొచ్చాక డయాఫ్రం వాల్ దెబ్బతీశారు. గోదావరి, కృష్ణా, పెన్నా నదులను అనుసంధానం చేస్తాం. రాష్ట్ర భవిష్యత్తుకు 2047 విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నాం. 2000 సంవత్సరం కంటే ముందు విజన్ 2020 అంటే ఎగతాళి చేసి 420 అన్నారు. కానీ విమర్శించిన వాళ్లే 420లు అయ్యారు. నా విజన్ ఏమిటో 420లకు అర్థం కాదు, తెలీదు. ప్రపంచం లోనే తెలుగువారు అగ్రగామిగా ఉండాలన్నది నా ధ్యేయం. మీ ఆదాయాలు పెంచుతాం. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలి. ఒకప్పుడు థింక్ గ్లోబల్... యాక్ట్ లోకల్... ఇప్పుడు థింగ్ గ్లోబల్...యాక్ట్ గ్లోబల్‌గా ఉండాలి.గత ఐదేళ్లు ఏ రాక్షసుడు ఎప్పుడొస్తాడో తెలియక ప్రజలు భయంతో బతికారు. కానీ ఇప్పుడు ప్రజలు స్వేచ్ఛగా, ఆనందంగా ఉన్నారు. ప్రజలిచ్చిన గెలుపుతో రాష్ట్ర పరపతి పెరిగింది. టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పోటీ చేశాయి. మేం ఆలోచించింది కేవలం రాష్ట్రాన్ని పరిరక్షించు కోవాలని. రాష్ట్ర భవిష్యత్తు కాపాడుకోవాలని నిర్ణయం తీసుకున్నాం. నా రాజకీయ జీవితం లో చూడని విజయాన్ని ప్రజలు ఇచ్చారు. రాష్ట్రం నుంచి భూతం పోయిందని ఏమరపాటుగా ఉండ కుండా ఆ భూతాన్ని శాశ్వతంగా దూరం చేయాలి' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## అమరావతి.. రైజెస్ అగైన్!

రాజధాని అమరావతికి పున:ప్రతిష్ఠ చేసి.. వేదమంత్రోచ్చారణల మధ్య నిర్మాణ పనులను ప్రారంభించిన సందర్భంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్ వేదికగా చేసిన ట్వీట్ ఇది. ఆ ట్వీట్‌లో అమరావతి రాజధాని పనుల పున:ప్రారంభంపై రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేశారు. 2022 అక్టోబర్ 22న నాడు ప్రతిపక్ష నేతగా -'నిజం, న్యాయం, త్యాగం, సంకల్పం ఉన్న అమరావతే గెలుస్తుంది! అమరావతే నిలుస్తుంది!! ఇదే ఫైనల్' అంటూ అప్పుడు ట్వీట్ చేశారు. రాజధానిపై వైసీపీ కుట్రలు సాగవంటూ అప్పుడు చేసిన ట్వీట్‌ను గుర్తుచేస్తూ..రాజధాని పనుల పున: ప్రారంభంపై సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ తాజా ట్వీట్ చేశారు.







అమరావతి రాజధాని పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం పునఃప్రారంభించారు. రాజధానిలో ఏపీ సీఆర్‌డీఏ ప్రాజెక్ట్ కార్యాలయ భవన పనులను పూజలతో తిరిగి ప్రారంభించారు. అక్కడినుంచి ఉండవల్లి వెళుతూ సీడ్‌యాక్సిస్ రోడ్డుమీదుగా వెళ్లే విజయవాడ బైపాస్ రోడ్ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో మంత్రి పి.నారాయణ, సీఆర్డీఏ అధికారులు పాల్గొన్నారు.







వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కోసం బార్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ సభ్యులు రూ.10 లక్షల విరాళం అందించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని శనివారం ఉండవల్లి నివాసంలో కలిసి చెక్కును అందించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు వారిని అభినందించారు.

# ఇంటర్ విద్యార్థినిపై పెట్రోలు దాడి

- కడప జిల్లాలో దారుణం
- వివరాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి
- విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిపై ఆరా
- ఘటనా స్థలికి జిల్లా ఎస్పీ, అధికార్లు

బద్వేల్: కడప జిల్లా బద్వేలు సమీపంలో విద్యార్థినిపై పెట్రోల్ దాడి ఘటన కలకలం రేపింది. బద్వేలు పట్టణంలోని రామాంజనేయనగర్‌కు చెందిన విద్యార్థిని స్థానిక ప్రైవేటు కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. అదే కాలనీకి చెందిన విఘ్నేశ్ తరచూ ఆమె వెంటపడుతుండేవాడు. బాలికను 8వ తరగతి నుంచే ప్రేమ పేరుతో వేదిస్తున్నాడు. ఇటీవలే విఘ్నేష్‌కు వివాహం కాగా.. అతని భార్య గర్భవతి కూడా. అయినా విద్యార్థిని వెంటపడటం ఆపలేదు. శనివారం మధ్యాహ్నం కళాశాలలో ఉన్న విద్యార్థినికి ఫోన్ చేసి కలవాలని చెప్పాడు. ఈరోజు తనను కలవకపోతే ఆత్మహత్య చేసుకుంటానని ఫోన్లో బెదిరించాడు. దీంతో గత్యంతరం లేని స్థితిలో బాలిక కళాశాల నుంచి ఆటోలో బయలుదేరింది. బద్వేలు పాలిటెక్నిక్ కళాశాల వద్ద నిందితుడు కూడా ఆటో ఎక్కాడు.

ఇద్దరూ బద్వేలుకు పది కిలోమీటర్ల దూరంలోని సెంచరీ ప్లైవుడ్ పరిశ్రమ సమీపంలోని ముళ్లపొదల్లోకి వెళ్లారు. అక్కడ విద్యార్థినిపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు విఘ్నేశ్. కాలిన గాయాలతో కేకలు వేస్తుండగా.. సమీపంలోని పొలాల్లో పని చేస్తున్న కూలీలు వచ్చి ఆమెను రక్షించారు. నిందితుడు పరారయ్యాడు.

పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వాహనంలో బద్వేలు ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్‌కు తరలించారు. 80 శాతం కాలిన గాయాలతో ఇంటర్ విద్యార్థిని ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతోంది. కడప రిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని నుంచి జిల్లా జడ్జి వాంగ్మూలం నమోదు చేసుకున్నారు.

## వివరాలు తెలుసుకున్న సీఎం చంద్రబాబు

కడప జిల్లాలో చోటుచేసుకున్న దారుణ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారుల నుంచి ఫోన్ సమాచారం తీసుకున్న సీఎం.. కడప రిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు. మెరుగైన వైద్యం అందేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి వెంటనే నిందితుడిని అరెస్టు చేయాలని ముఖ్యమంత్రి పోలీస్ అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఘటనా స్థలికి చేరిన జిల్లా ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులు పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

చైతన్యరథం

# ఇబ్బందుల్లో ఉన్నాం.. ఆదుకోండి



- మంత్రి నారా లోకేష్‌కు మొరపెట్టుకున్న జనం
- విశాఖలో మంత్రి లోకేష్ 45వ రోజు ప్రజాదర్బార్
- ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి అర్జీలు స్వీకరించిన మంత్రి

విశాఖపట్నం(చైతన్యరథం): విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తన రెండో రోజు విశాఖ పర్యటనలో భాగంగా శనివారం ఉదయం జిల్లా పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. 45వ రోజు ప్రజాదర్బార్‌కు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ప్రజలు తరలివచ్చారు.తాము ఎదుర్కొంటున్న సమస్యలపై స్వయంగా మంత్రిని కలిసి విన్నవించారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి నారా లోకేష్.. వారి నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు.

ఎలాంటి ఆధారంలేని తమకు టిడ్కో ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని విజయ నగరం జిల్లా బొద్దూరుకు చెందిన వావిలపల్లి హేమలత కోరారు. ఏపీ టూరిజం కార్పొరేషన్‌లో తనకు ఉద్యో గం కల్పించాలని బొద్దూరుకు చెందిన వావిల పల్లి వేణుగోపాలరావు విజ్ఞప్తి చేశారు. 1998 డీఎస్సీ ఎంటీఎస్ ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించాలని డీఎస్సీ 1998 టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. నాయీ బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేసి నాయీ బ్రాహ్మణులను ఆదుకోవాలని విశాఖకు చెందిన దేవగుప్త రమేష్ కోరారు. మీ-సేవ సీఎస్‌సీ సెంటర్ లాగిన్ ఐడీని పునరుద్ధరించాలని గొల్లలపాలెంకు చెందిన కే.రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ భూమి విక్రయించి తమను మోసం చేసిన వారిపై చర్యలు తీసుకుని, న్యాయం చేయాలని విశాఖకు చెందిన ఆర్.లక్ష్మి కోరారు. దివ్యాంగురాలైన తన కుమార్తెకు గత ప్రభుత్వం పెన్షన్ నిలిపివేసిందని, దానిని పునరుద్ధరించాలని విశాఖకు చెందిన పుక్కళ్ల అప్పలరాజు విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.



























## పబ్లిక్ లైబ్రరీల పర్యవేక్షణకు ప్రత్యేకాధికారి



- మంత్రి నారా లోకేష్ నిర్ణయం
- విశాఖలో ప్రాంతీయ గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ

విశాఖపట్నం (చైతన్యరథం): రాష్ట్రంలో పబ్లిక్ లైబ్రరీలను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. విశాఖ పర్యటనలో రెండోరోజు శనివారం నెహ్రూ బజార్ ప్రాంతీయ గ్రంథాలయాన్ని మంత్రి లోకేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం 8గంటలకు తెరవాల్సిన లైబ్రరీ... 9.45 గంటలకు కూడా మూసివేసి ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయాల బలోపేతానికి మంత్రి లోకేష్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా పబ్లిక్‌లైబ్రరీల పర్యవేక్షణకు ఒక స్పెషల్ ఆఫీసర్‌ను నియమించాలని నిర్ణయించారు. విద్యార్థులు, నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సన్నద్ధం కావడానికి దేశం లోనే బెస్ట్ మోడల్‌ను అధ్యయనం చేసి రాష్ట్రంలో పబ్లిక్ లైబ్రరీల వ్యవస్థను బలోపేతం చేయాలని ఆదేశించారు.




# లోకేష్ మా పాలిట దేవుడయ్యా!



- మా కొడుకుని మా చెంతకు చేర్చారు
- మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన దంపతులు
- ప్రజల సకల సమస్యల పరిష్కార వేదికగా మంత్రి నారా లోకేష్ ప్రజా దర్బార్

విశాఖపట్నం (చైతన్యరథం): ఇంటి నుంచి వెళ్లిపోయిన మా కొడుకు వావిలపల్లి చైతన్య నాయుడుని తిరిగి మా దగ్గరకు చేర్చిన మంత్రి నారా లోకేష్ మా పాలిట దేవుడయ్యా...అంటున్నారు రాజాం నియోజకవర్గం సంతకవిటి మండలం బొద్దూరు గ్రామానికి చెందిన వావిలపల్లి వేణుగోపాలరావు, హేమలత దంపతులు.

విశాఖపట్నంలో మంత్రి నారా లోకేష్‌ని శనివారం కలిసిన దంపతులు ఆయన చేసిన సహాయానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ధైర్యంగా ఉండండి, అండగా ఉంటాం అంటూ మంత్రి ఇచ్చిన భరోసాతో నిరుపేద తల్లిదండ్రులు ఆనందానికి అవధులు లేవు.

కూలి పనులు చేసి జీవించే వావిలపల్లి వేణుగోపాలరావు, హేమలత దంపతులకు ముగ్గురు అబ్బాయిలు సంతానం. బంధువుల ఇంట్లో ఉండి చదువుకుంటున్న మూడో అబ్బాయి చైతన్య నాయుడు అకస్మాత్తుగా ఇంటి నుంచి వెళ్లిపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. బంధువుల ఇళ్లు, పుణ్యక్షేత్రాలు, పట్టణాలు వెతికి విసిగి వేసారి పోయారు. స్వామీజీల్ని కలిసి కొడుకు ఆచూకీ కోసం వేడుకున్నారు. చివరికి మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌కి వచ్చి వినతిపత్రం అందించారు. మంత్రి లోకేష్ ఆదేశాలతో పోలీసులు అన్వేషణ ప్రారంభించారు. అబ్బాయి ఉండొచ్చు అనుకున్న ప్రాంతాల్లో పోస్టర్లు అతికించారు. బంధువులు ఇళ్లు గాలించారు. చివరికి హైదరాబాదులో ఉన్న చైతన్య నాయుడు ఫోన్ చేయడంతో పోలీసులు అక్కడకు చేరుకుని అబ్బాయిని క్షేమంగా తల్లిదండ్రులు చెంతకు చేర్చారు. అబ్బాయి ఇంటికి చేరడంతో తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేవు. బెంగతో మంచం పట్టిన పెద్దమ్మ అబ్బాయి రాకతో కోలుకుంది.

ఈ రోజు మేము సంతోషంగా ఉన్నామంటే లోకేష్ కారణమని, నా కొడుకును వెతికి మాకు అప్పగించిన పోలీసులు, లోకేష్ ఆదేశాలతో కేసును ఫాలోఅప్ చేసిన సిబ్బందికి రుణపడి ఉంటామని దంపతులు తెలియజేశారు. నిరుపేదలమైన తమకు ఉపాధి చూపించాలని మంత్రి నారా లోకేష్‌ని కోరగా, తప్పనిసరిగా సాయం చేస్తామని హామీ ఇచ్చారని సంతోషం వ్యక్తం చేశారు.





## ఎలిమెంటరీ స్కూలులో మంత్రి లోకేష్ ఆకస్మిక తనిఖీ

- అంగన్వాడీ పిల్లలతో సరదాగా గడిపిన మంత్రి

విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖపట్నం నెహ్రూ బజార్ మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాలలను రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ బాలల గదిని సందర్శించిన లోకేష్... కొద్దిసేపు వారితో సరదాగా గడిపారు. ఏబీసీడీలు, రైమ్స్ వచ్చా అని అడగ్గా... వారు ఆడుతూ పాడుతూ సమాధానాలు ఇచ్చారు. గుడ్లు, పౌష్టికాహారం సరఫరాపై టీచర్లను ఆరా తీశారు. విద్యార్థులకు చాక్లెట్లు పంచి, వారితో కలిసి లోకేష్ ఫోటో దిగారు.







చైతన్యరథం

## రాష్ట్రంలో పారదర్శకంగా

# ఉచిత ఇసుక విధానం

- సీనరేజీతో వచ్చే రూ.264 కోట్లను కూడా రద్దు చేశాం
- మద్యం షాపుల్లో నిబంధనలు ఉల్లంఘించకుండా చర్యలు
- రిటైర్డ్ జడ్జితో టెండరు కమిటీ వేసి ధరలను నిర్ణయిస్తాం
- త్వరలో గీత కార్మికులకు షాపులకు దరఖాస్తుల ఆహ్వానం
- ఐదేళ్లు ఇసుక, మద్యంలో దోపిడీ చేసి జగన్‌రెడ్డి నీతి కబుర్లా?
- అక్రమ తవ్వకాలతో ఇసుకలో వెయ్యి కోట్లు దోచుకున్నారు
- ఎన్‌జీటీ రూ.100 కోట్లు జరిమానా విధించింది నిజం కాదా?
- కల్తీ మద్యంతో దోచుకుని లక్షల మంది ప్రాణాలు తీయలేదా?
- గంజాయి, డ్రగ్స్ ఆదాయం కోసం బీరు రేట్లు పెంచి నీతికబుర్లా?
- మీ ప్యాలెస్‌కు ఆదాయమే తప్ప రాష్ట్రానికి ప్రయోజనం లేదు
- గనులు భూగర్భ వనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర



మంగళగిరి(చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పారదర్శకంగా ఉచిత ఇసుక అమలు చేస్తున్నామని గనులు భూగర్భ వనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఎద్దుల బండికి మాత్రమే ఉచిత ఇసుక రవాణా ఉండేది.. మా ప్రభుత్వంలో ట్రాక్టర్‌కు అవకాశం ఇవ్వడం జరిగిందని వివరించారు. ఇసుక, మద్యంలో దోపిడీ జరిగిందని జగన్‌రెడ్డి మొసలి కన్నీరు కారుస్తున్నారని ధ్వజమెత్తారు. గత ఐదేళ్లు అక్రమ ఇసుక ద్వారా రూ.1000 కోట్లు జగన్‌రెడ్డి దోచుకున్నారని మండిపడ్డారు. నేడు కూటమి ప్రభుత్వం పారదర్శకంగా ఉచితఇసుక ప్రజలకు అందిస్తున్నట్లు చెప్పారు. కావాలంటే జగన్‌రెడ్డి కూడా స్వయంగా ట్రాక్టర్ వేసుకుని ఉచిత ఇసుకను తాడేపల్లి ప్యాలెస్‌కు తీసుకెళ్లవచ్చని తెలిపారు.గత ఐదేళ్లుమైనింగ్ విధానాన్ని కూడా భ్రష్టు పట్టించిన మీరు భవన నిర్మాణ కార్మికులను సర్వనాశనం చేశారు. వైసీపీ హయాంలో తాడేపల్లి ప్యాలెస్‌కు ఆదాయం వచ్చిందే తప్ప రాష్ట్రానికి ఆదాయంరాలేదని ధ్వజమెత్తారు. అక్రమంగా ఇసుక తవ్వకాలు చేయడంవల్ల నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వైసీపీ నాయకులకు రూ.100కోట్లు జరిమా నా విధించడం నిజం కాదా? అని ప్రశ్నించారు. వైసీపీ తొత్తులుగా పనిచేసిన కలెక్టర్లను కోర్టు లకు వెళ్లేలా చేసి సంజాయిషీ చెప్పుకునేలా చేశారు. కంటెంట్ ఆఫ్ కోర్టు కింద నోటీసులు ఇచ్చింది వాస్తవం కాదా? ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్‌తో సెమీ మెకానిజం పెట్టి కోట్ల రూపాయల ఇసుకను దోపిడీ చేసింది నిజం కాదా? అని ప్రశ్నించారు. వైసీపీ చేసిన అనైతిక విధానాల వల్ల 130 రీచ్‌లు సీజ్ చేశారు. దీంతో 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు రోడ్డునపడి వందల మంది ఆత్మహత్యలు చేసుకు న్నారన్నారు. వైసీపీ చేసిన అరాచకాల వల్ల ఎన్జీటీ కఠినతరమైన నిర్ణయాలు తీసుకుం దని ఆ కారణంగా అన్నీ రీచ్‌లను తెరవలేకపోతున్నామని వివరించారు. 80 లక్షల టన్నుల ఇసుక ఉందని వైసీపీ అసత్యాలు చెబుతోంది. కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చే నాటికి 35 లక్షల టన్నుల మాత్రమే ఇసుక అందుబాటులో ఉంది. ఆన్‌లైన్ పోర్టల్‌లో ఏపీ శాండ్ మేనేజ్‌మెంట్ సిస్టం పెట్టి గ్రామ సచివాలయాల ద్వారా కూడా ఇసుకను అందిస్తున్నట్లు చెప్పారు. ఎనిమిది జిల్లాల్లో డీసెటిటేషన్ పాయింట్లను ప్రారంభించామని, సామాన్యుడికి ఉచిత ఇసుక చేర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కొన్ని జిల్లాల్లో అసలు రీచ్‌లు లేవని, సీనరేజ్ ద్వారా వచ్చే రూ.264 కోట్ల ఆదాయా న్ని కూడా రద్దు చేసి కేవలం నిర్వహణ చార్జీలు మాత్రమే తీసుకుంటున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అంతా పారదర్శకంగా చేస్తుందని, జగన్‌రెడ్డికి తాము సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని, ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటామని హితవుపలికారు. రాబోయే కాలంలో ఏపీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరగుతా యి. ఇంకా అతి తక్కువ రేటుకే ఇసుకను అందిస్తాం. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నాశనం అవ్వడానికి కారణం జగన్ రెడ్డి కాదా? మీ ధనదాహానికి ప్రజల రక్తాన్ని పీల్చి డబ్బులు దోచుకుంది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు.

### కల్తీ మద్యంతో దోచుకుని నీతి కబుర్లు చెబుతారా?

ఏ రాష్ట్రంలో లేని విధంగా మద్యం నూతన పాలసీని పారదర్శకంగా అమలు చేస్తున్నాం. మీ స్వార్థం కోసం ఎక్సైజ్ శాఖను నిర్వీర్యం చేసి సెబ్ పేరుతో అక్రమ మద్యం వ్యాపారానికి అడ్డులేకుండా చేసుకోవడం నిజం కాదా? మద్యం తయారీ నుం చి రిటైల్ అమ్మకాల వరకు అన్ని వ్యవస్థలను గుప్పెట్లో పెట్టుకుని ప్రభుత్వ షాపుల పేరుతో దోచుకున్నది నిజం కాదా? జగన్‌రెడ్డి విషపూరిత మద్యం వల్ల రాష్ట్రంలో లక్షల మందిపైగా ప్రాణాలు కోల్పోయారు. 40 లక్షల మంది అనారోగ్యం పాల య్యారు. ప్రభుత్వ షాపుల్లోనే ఎమ్మార్పీ ఉల్లంఘనలు 930 కేసులు నమోదు అయిన మాట వాస్తవం కాదా? 856కల్తీ మద్యం కేసులు వైసీపీ హయాంలో నమోదు అయిన మాట వాస్తవం కాదా? ప్రభుత్వ మద్యందుకాణాల్లో నాన్ డ్యూటీ పెయిడ్ 20 కేసులు, మద్యం షాపుల్లో ఆర్థిక అవకతవకలపై 45 కేసులు.. రూ.2.63కోట్ల అవినీతి జరిగిన మాట వాస్తవం కాదా? 2019-23మధ్య 321శాతం అక్రమ రవాణా కేసులు నమోదుఅయ్యాయి. గతంలో తెలంగాణకు రూ.4 వేల కోట్లు వ్యత్యాసం ఉంటే వైసీపీ పాలనలో 43వేల కోట్లు వ్యత్యాసం ఉంది. గంజాయి, డ్రగ్స్ ఆదాయం పెంచుకోవడానికి బీర్లు రేట్లు పెంచిన.. మీరు నీతి కబుర్లు చెబుతున్నారా?

### త్వరలో గీత కార్మికులకు మద్యం షాపులకు దరఖాస్తులు

ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా ఈఎన్ఏ పరీక్షలు ఆరు దశల నుంచి 13దశలకు పెంచాం. పొరుగు రాష్ట్రాలు, దేశవ్యాప్తంగా ఉన్న మద్యాన్ని ఏపీలో అందుబాటులో ఉంచేలానూతన పాలసీ తీసుకొచ్చాం. రూ.99కే క్వార్టర్ మద్యం అందించే ప్రయత్నం చేస్తున్నాం. రిటైర్డ్ జడ్జితో టెండర్ కమిటీ వేసి ధరలను నిర్ణయించబోతున్నాం. కల్లుగీత కార్మికులకు కేటాయించిన 340షాపులకు త్వరలోనే దరఖాస్తు లు పిలుస్తాం. గతంలో మద్యం ధరలు ఇష్టం వచ్చినట్లు పెంచారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గత ప్రభుత్వంలో మద్యంలో జరిగిన అవినీతిపై శ్వేతపత్రం విడుదలచేశాం. మద్యం ద్వారా జగన్మోహన్‌రెడ్డి రూ.1900 కోట్లు దోచుకున్నారు. అక్టోబరు 1 నుంచి 3,396ప్రైవేట్ మద్యం షాపులకు టెండర్లు పిలవడం జరిగింది. 80,882 దరఖాస్తుల రూపంలో ప్రభుత్వానికి రూ.1,797 కోట్లు ఆదాయం వచ్చింది. 16వ తేదీ నుంచి పార్దీలకతీతంగా ఈ ప్రక్రియ చేపట్టాం. టెండర్ కమిటీ విధానం వచ్చిన తరువాత రేట్లు రీస్ట్రక్చర్ చేయడానికి చర్యలు తీసుకుంటాం. నిబంధనలు ఉల్లంఘించకుండా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నాం. బడులకు, దేవాల యాలకు 100 మీటర్ల లోపు మద్యం షాపులు ఉండకుండా చూసుకుంటాం. ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్‌ను కూడా బలోపేతం చేస్తాం. డీ ఎడిక్షన్ సెంటర్లు, రిహ్యాబిటేషన్ ద్వారా అవగాహన కల్పిస్తాం. లాటరీల్లో ఎక్కడా తప్పు జరగలేదు. వైసీపీ నాయకులకు కూడా షాపులు వచ్చాయి. చాలా పారదర్శకంగా ఈ ప్రక్రియ చేపట్టాం. జగన్ ఆదాయం పోయింది కాబట్టి ఇష్టాను సారంగా మాట్లాడుతున్నారు. ప్రభుత్వంపై బురదజల్లితే మీరే నష్టపోతారని హితవుపలికారు.

# డ్రోన్ సమ్మిట్‌కు చురుగ్గా సన్నాహాలు

## - పున్నమి ఘాట్ వద్ద మెగా డ్రోన్ షో ఏర్పాట్లపై అధికారుల పరిశీలన





విజయవాడ (చైతన్యరథం): ఈ నెల 22, 23 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న అమరావతి డ్రోన్ సమ్మిట్-2024కు ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. రెండు రోజుల సదస్సు జరిగే మంగళగిరి సీకే కెన్వెన్షన్‌లోనూ, ఇటు 22వ తేదీ సాయంత్రం విజయవాడ కృష్ణానది తీరాన పున్నమి ఘాట్ వద్ద మెగా డ్రోన్ షో నిర్వహణకు ఏర్పాట్లు చకచకా జరిగిపోతున్నాయి. పున్నమి ఘాట్ వద్ద నిర్వహించే డ్రోన్ షోకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా అధికారులతో కలిసి డ్రోన్ కార్పొరేషన్ ఎండీ కే దినేష్‌కుమార్ శనివారం పరిశీలించారు. ఎన్టీఆర్ జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ నిధి మీనా, విజయవాడ నగర పోలీసు కమిషనర్ ఎస్వీ రాజశేఖర్‌బాబు, విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర, తదితర ఉన్నతాధికారులతో కలిసి పున్నమి ఘాట్‌లో చేపడుతున్న ఏర్పాట్ల గురించి చర్చించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రులు, వీవీఐపీలు పలువురు ఈ డ్రోన్ షో తిలకించడానికి వస్తుండటంతో భద్రత ఏర్పాట్లు ఎలా చేయాలి, డ్రోన్ షో తిలకించేందుకు ఎవరెవరికి ఏఏ ప్రాంతాల్లో ఏర్పాట్లు చేయాలి అనే అంశంపై నిర్వాహకులకు అధికారులు పలు సూచనలు చేశారు. ఈ షో తిలకించడానికి ప్రజలు పెద్ద ఎత్తున వచ్చే అవకాశమున్నందున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా, పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను డ్రోన్ కార్పొరేషన్ ఎండీ దినేష్ కుమార్ కోరారు. డ్రోన్ షోతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రాకర్ షో కూడా ఉంటుంది కాబట్టి ఆయా కార్యక్రమాలు తిలకించడానికి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు. షో తిలకించడానికి వచ్చే ప్రజలకు మంచినీరు, తదితర సదుపాయాలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. వాహనాల పార్కింగు ఎక్కడ చేయాలి, ఏఏ వాహనాలను లోనికి అనుమతించాలి, తదితర అంశాల గురించి అధికారులు చర్చించారు.

## వర్షాలకు పంట నష్టపోయిన

# ప్రతి రైతును ఆదుకుంటాం



- మంత్రి డోలా భరోసా
- ప్రకాశం జిల్లాలో రూ.400 కోట్ల పంట నష్టం అంచనా
- దర్శి, మార్కాపురం నియోజకవర్గాల్లో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన మంత్రి

దర్శి, పొదిలి (చైతన్యరథం): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి హామీ ఇచ్చారు. ప్రకాశం జిల్లాలో రూ.400కోట్ల మేర పంట నష్టం జరిగిందని తెలిపారు. శనివారం దర్శి నియోజకవర్గంలోని తాళ్లూరు మండలం రామభద్రాపురం, మాధవరం గ్రామాల్లో, మార్కాపురం నియోజకవర్గంలోని పొదిలి మండలం కొండాయపాలెం గ్రామంలో నీట మునిగిన పంట పొలాలను మంత్రి పరిశీలించారు. మంత్రి డోలా వెంట దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఇతర అధికారులు ఉన్నారు.

ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి పంట నష్టం వివరాలను మంత్రి డోలా తెలుసుకున్నారు. అనంతరం మంత్రి డోలా మాట్లాడుతూ...ఈక్రాప్ ద్వారా రైతులకు ఇన్సూరెన్స్ అందించేందుకు చర్యలు చేపడతామన్నారు. దెబ్బతిన్న పంటలకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి రైతులను ఆదుకుంటామన్నారు. ప్రకాశం జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకు 300నుండి 400కోట్లరూపాయల వరకు పంట నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారని, దీనిపై ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్నారు. ఈ క్రాప్ చేయనివారికి కూడా నష్ట పరిహారం అందే విధంగా ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. కౌలు రైతులను కూడా ఆదుకునే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. పంట నష్ట పోయిన రైతులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఇప్పటికే కౌలు రైతులపై సమీక్షించారన్నారు. ప్రకాశం జిల్లాలో దర్శి, కొండేపి, మార్కాపురం, గిద్దలూరులతో పాటు ఇతర నియోజకవర్గాలలో చేతికి వచ్చిన జొన్న, సజ్జ, పొగాకు, బొప్పాయి, మిర్చి తోటలకు నష్టం జరిగినట్లు రైతులు తెలియజేశారన్నారు. జిల్లా కలెక్టర్ కూడా రైతులకు జరిగిన నష్టాలపై త్వరితగతిన అంచనాలు వేయాలని మంత్రి కోరారు. మార్కాపురం నియోజకవర్గంలో మార్కాపురం, తర్లపాడు కొనకనమిట్ల, పొదిలి మండలాలలో సజ్జ,పొగాకు,ఉద్యానవన పంటలైన బొప్పాయి, తదితర పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. వ్యవసాయ అధికారులు అంచనాలు తయారు చేస్తున్నారని, త్వరలో ఇన్పుట్ సబ్సిడీ ఇచ్చి రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కొండాయపాలెం గ్రామంలో దెబ్బతిన్న సజ్జ, పొగాకు పంటలను పొలంలోకి రైతులతో కలిసి వెళ్లి పరిశీలించారు. పలువురు రైతులు జరిగిన నష్టాలపై మంత్రికి వివరించారు.

దర్శి నియోజకవర్గంలో మంత్రితో పాటు పర్యటించిన టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలు రైతాంగానికి తీరని నష్టాన్ని కలిగించాయ న్నారు. కుండపోత వర్షంతో పొలాలన్నీ జలమయ మయ్యాయన్నారు. ముఖ్యంగా ముండ్లమూరు, తాళ్లూరు, దర్శి, కురిచేడు మండలాల్లో వర్ష ప్రభావం ఎక్కువగా ఉందన్నారు.మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి స్వయంగా నియోజకవర్గంలోని గ్రామాలకు వచ్చి దెబ్బతిన్న పంటలను పరిశీలించడం పట్ల ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ఏ రైతు నష్టపోకుండా ప్రభుత్వం నుండి సహాయం అందే విధంగా ప్రయత్నిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరు మండల ఎంపీపీ తనికొండ శ్రీనివాసరావు, మండల టీడీపీ అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, దర్శి నియోజకవర్గం, మరియు తాళ్లూరు మండలం లోని వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## గుడివాడ నియోజకవర్గంలో..

# తీరనున్న తాగునీటి కష్టాలు

- ఎమ్మెల్యే రాము వినతిపై సత్వరం స్పందించిన ఉప ముఖ్యమంత్రి పవన్
- మూడు మండలాల్లోని 43 గ్రామాల్లో నీటి పరీక్షలు పూర్తి
- నందివాడ మండలంలో రూ.91 లక్షలతో నీటిశుద్ధి పనులకు అనుమతులు
- గుడివాడ, గుడ్లవల్లేరు మండలాల్లో పనులకు అంచనాలు రూపొందించాలని ఆదేశం



అమరావతి (చైతన్యరథం): నాయకుడు ప్రజలు బాధలను మనసుతో వినడం ఒక ఎత్తయితే.. దానికి వెనువెంటనే పరిష్కారాన్ని వెతకడం చిత్తశుద్ధికి నిదర్శనం. ఆ చిత్త శుద్ధితోనే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించటంతో కృష్ణా జిల్లా గుడివాడ నియోజకవర్గంలో తాగునీటి సమస్య పరిష్కారం దిశగా అడుగులు పడ్డాయి.

గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఇటీ వల కంకిపాడులో జరిగిన 'పల్లె పండుగ' ప్రారంభ కార్యక్రమంలో తన నియోజకవర్గంలో మూడు మండలాల్లోని 43గ్రామాల్లో కలుషిత తాగునీటి సమస్యను ఉప ముఖ్యమంత్రి పవన్ దృష్టికి తెచ్చారు. సమస్య తీవ్రతను గుర్తించి వేదిక పైనుంచే దానికి శాశ్వత పరిష్కారం చూపుతామని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు.

ఈ హామీ అమలు మేరకు తర్వాత రోజు నుంచే గుడివాడ నియోజకర్గంలో కలుషిత నీరు బారిన పడిన గ్రామాల్లో రక్షిత మంచినీటి సరఫరా శాఖ యంత్రాంగాన్ని నీటి పరీక్షలు చేయాలని ఆదేశించారు. దాదాపు అన్ని గ్రామాల్లోనూ నీటి పరీక్షలు చేసిన అనంతరం రక్షిత తాగునీరు సరఫరాలో లోపాలున్నట్లు గుర్తించారు. దీనిని నివారంచేందుకు సత్వరమే పనులు మొదలు పెట్టేందుకు గాను నందివాడ మండలంలో 12 పనులు గుర్తించి రూ.91 లక్షలు కేటాయించారు. తాగునీటిని శుద్ధి చేసే ఫిల్టర్ బెడ్ల నిర్మాణంతో పాటు, నీటి ప్లాంట్లకు మరమ్మతులు చేసేందుకు నిర్ణయించారు. వెంటనే ఈ పనులు మొదలుపెట్టాలని ఆర్ డబ్ల్యూఎస్ అధికారులకు పవన్ కళ్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. మిగిలిన గ్రామాల్లో సైతం తాగు నీటి ప్లాంట్ల మరమ్మతులపై దృష్టిపెట్టి వాటికి సంబంధించిన అంచనాలను సత్వరమే రూపొందించాలని స్పష్టం చేశారు.

మొదటిగా సమస్య తీవ్రత అధికంగా ఉన్న నందివాడ మండలంలోని పోలసింగ వరం, లక్ష్మీనరసింహపురం, జనార్ధన పురం, జనార్ధనపురం(హెచ్‌డబ్ల్యూ), కుదరవల్లి, పెదవిరివాడ, పొనుకుమాడు, వెన్నెన పూడి, రామాపురం, కుదరవల్లి, ఇలపర్రు, నందివాడ గ్రామాల్లో ఫిల్టర్ బెడ్లు, సరఫరాలో లోపం లేకుండా అవసరమైన పనులు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ నిధులు మంజూరు చేశారు.

## జీవో 117 రద్దుతో

# లోకేష్ మాట నిలుపుకున్నారు

- విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తున్నారు
- జగన్‌రెడ్డి బుర్ర తక్కువ పనులతో విద్యావ్యవస్థ నాశనం
- టీడీపీ నాయకురాలు, మాజీ మంత్రి పీతల సుజాత



మంగళగిరి(చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వ హయాంలో పాఠశాల విద్యలో అల్లకల్లోలం సృష్టించిన జీవో 117ను రద్దు చేసి కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందని మాజీమంత్రి పీతల సుజాత అన్నారు. తెలుగుదేశం కేంద్ర కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 117 జీవో రద్దు నిర్ణయం తీసుకున్న మంత్రి నారా లోకేష్‌కు అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఇబ్బంది పెట్టేలా వైసీపీ తెచ్చిన జీవో 117విద్యార్థుల పాలిటశాపంగా మారిందని మండిపడ్డారు. వైసీపీ పాలనలో చేసిన పాపాలను ప్రక్షాళనచేస్తూ నిర్వీర్యంచేసిన విద్యావ్యవస్థను విద్యాశాఖ మంత్రి లోకేష్ గాడిన పెడుతున్నారన్నారు. జగన్‌రెడ్డి అవగాహనారాహిత్యం, అనాలోచిత నిర్ణయాలతో విద్యారంగాన్ని సర్వనాశనం చేశారని ధ్వజమెత్తారు. తరగతుల విలీనం, ఉపాధ్యాయుల సర్దుబాటు, టీచర్లకు వారానికి 42 పీరియడ్ల బోధన, ప్రాథమిక స్థాయిలో 20మందికి ఒక టీచర్ వంటి బుర్ర తక్కువ ఆలోచనల ఫలితంగా పాఠశాల విద్య సర్వనాశనమైందని.. ఇది జగన్‌రెడ్డి విధ్వంస పాలనకు నిదర్శనమని మండిపడ్డారు. ఉపాధ్యాయులను మద్యం షాపుల వద్ద కాపలా పెట్టడం, మరు గుదొడ్లు శుభ్రంచేయించటం వంటి పనులతో వారిని అవమానించిన నీచ చరిత్ర జగన్‌రెడ్డిది. చంద్రబాబు ముందు చూపుతో ప్రాథమిక విద్య బలోపేతం కోసం ఒకటి నుంచి ఐదు తరగతులు ఒక్కచోటే ఉండే విధానం తెస్తే.. జగన్‌రెడ్డి తలాతోకా లేని నిర్ణయాలతో 3,4,5 తరగతులు హైస్కూల్‌లో కలిపి పిల్లల పాలిట కంసమామగా మారాడు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత టీచర్లపై పని ఒత్తిడి తగ్గించి ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నాం. పిల్లలకు మంచి మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం. రానున్న కాలంలో విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారుబాట వేసేందుకు లోకేష్, కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు.

# దివ్యాంగులనూ మోసం చేసిన జగన్‌రెడ్డి ప్రభుత్వం

- హార్టికల్చర్ యూనివర్సిటీలో వైసీపీ అనుకూలురుకే ఉద్యోగాలు
- కర్నూలు జిల్లా ఎమ్మిగనూరుకు చెందిన నరేష్ ఆవేదన
- ప్రజావినతుల కార్యక్రమంలో వైసీపీ నిర్వాకాలపై ఫిర్యాదులు
- బొల్లా బ్రహ్మనాయుడి అనుచరుల దందా..జేసీబీతో ఇల్లు ధ్వంసం
- టీడీపీ ఏజెంట్‌గా కూర్చున్నందుకు బిల్లులు ఇవ్వకుండా ఆపేశారు
- వల్లభనేని అనుచరులు రాత్రికి రాత్రే వరి పంటను కోసుకెళ్లారు





మంగళగిరి(చైతన్యరథం): తాడేపల్లిగూడెం హార్టికల్చర్ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలకు పిలిచి ఎటువంటి సమాచారం ఇవ్వ కుండా వైసీపీ అనుకూలురుకే ఉద్యోగాలు ఇచ్చి మోసం చేశారని కర్నూలు జిల్లా ఎమ్మిగనూరుకు చెందిన ఎన్. నరేష్ అనే దివ్యాంగుడు మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ప్రజావినతుల కార్యక్రమంలో ఫిర్యాదు చేశాడు. వైసీపీ పార్టీ అనుకూలమైన వారికి మాత్రమే ఉద్యోగాలు ఇచ్చి దివ్యాంగులైన తమకు జగన్ రెడ్డి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని వాపోయారు. రెండుసార్లు దివ్యాంగుల కోటాలో రావాల్సిన ఉద్యోగాలు రాలేదని ఆవేదన వ్యక్తంచేశాడు. మంత్రి వాసంశెట్టి సుభాష్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర మైనార్టీసెల్ అధ్యక్షుడు మౌలానా ముస్తాక్ అహ్మద్, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు రిష్వంత్‌లకు వినతి పత్రం ఇచ్చి న్యాయం చేయాలని వేడుకున్నాడు.

- స్థలం విషయంలో కోర్టు ఆదేశాలు తమకు అనుకూలంగా ఉన్నప్పటికీ అప్పటి వినుకొం డ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అనుచరులు వందమంది వచ్చి తమ ఇంటిపై దాడి చేసి తమను కొట్టి జేసీబీతో ఇల్లు, కొట్టును ధ్వంసం చేసి వెళ్లారని వినుకొండకు చెందిన కామా వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశాడు. వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశాడు.
- జ్యోతుల చంటిబాబుతో రెవెన్యూ అధికారులు పోసుబాబు, చెల్లాయమ్మలు కుమ్మక్కై తమను భారీగా మోసం చేశారని కాకినాడ జిల్లాకు చెందిన వారు ఫిర్యాదు చేశారు. ప్రభు త్వ భూమిని జీరాయితిగా పెట్టి తమ చేత కోటిన్నర పెట్టి కొనుగోలు చేయించి రూ.40 లక్షలు లంచంగా తీసుకుని నట్టేట ముంచారని వాపోయారు. ఎన్నిసార్లు వెళ్లి అభ్యర్థించినా పట్టించుకోవడం లేదని, తమను మోసం చేసిన అధికారులను శాశ్వతంగా ఉద్యోగాల నుం చి తొలగించి తమకు న్యాయం చేయాలని కోరారు.
- తాను టీడీపీ ఏజెంట్‌గా కూర్చున్నందుకు 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉన్న శెట్టిపల్లి రఘురామిరెడ్డి తనను తీవ్ర ఇబ్బందులకు గురిచేశాడని కడప జిల్లా చాపాడుకు మండలం ఎన్.అనంతపురం గ్రామానికి చెందిన మల్లికార్జున రెడ్డి ఫిర్యాదు చేశాడు. వైసీపీ నేతలు తన పొలంలో పంటను ధ్వంసం చేసి పోలీసులతో భయపెట్టారని ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు రావాల్సిన బిల్లులు రాకుండా అడ్డుకోవడంతో రోడ్డున పడ్డామని, బిల్లులు ఇప్పించి ఆదుకోవాలని వేడుకున్నాడు.
- మాజీ ఎమ్మెల్యే వల్లభనేని అనుచరులు దౌర్జన్యంగా రాత్రికి రాత్రి తమ పొలంలో ఉన్న వరి పంటను కొసుకుపోయారని కృష్ణా జిల్లా గన్నవరం మండలం గోపవరపుగూడెంకు చెందిన వేమూరి రామారావు, వేమూరి నాగేశ్వరరావు ఫిర్యాదు చేశారు. పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చినా తీసుకోలేదని, పంటను సాగు చేస్తే ధ్వంసం చేస్తున్నారని, పోలీసులు వారి పై కఠినచర్యలు తీసుకోవాలని కోరారు.
- తమ స్థలాన్ని ఆక్రమించి అందులో దౌర్జన్యంగా నాగవరం గ్రామానికి చెందిన యోహాను ఇల్లు కట్టుకుంటున్నాడని.. అతనిపై చర్యలు తీసుకుని తమ స్థలం కబ్జా నుంచి విడిపించా లని ప్రకాశం జిల్లా క్రోసూరు మండలం గుడిపాడు గ్రామానికి చెందిన శారగొండి స్వామా జ్యం ఫిర్యాదు చేశారు.
- ఏపీ ప్రభుత్వ విధాన పరిషత్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆసుపత్రులలో అవుట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులను ఆప్కాస్‌లో చేర్చి ఉద్యోగ భద్రత కల్పించాలని మంత్రి వాసంశెట్టిని అభ్యర్థించారు.
- పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో న్యూవే కాంప్లెక్స్ పక్కన ఉన్న సర్వే నెంబర్ 195-1ఏ, 1బీలో ఉన్న తమ ప్లాట్‌లో అక్రమంగా నిర్మించిన రేకులషెడ్‌ను తొలగించి తమకు న్యాయం చేయాలని గుంటూరుకు చెందిన దాసరి శ్రీనివాసరావు, దాసరి రవికుమార్ విజ్ఞప్తి చేశారు.
- గండేపల్లి మండలం యర్రంపాలెంలో ఉన్న 3.56 సెంట్లను ఉద్దేశపూర్వకంగా నిషేధిత జాబితా 22-ఏ కేటగిరి ఇ-5లో చేర్చి హైదరాబాద్ ఎండోమెంట్ వారు కబ్జా చేశారని.. తమ భూమిని కబ్జా నుంచి విడిపించాలని కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం కాట్రావుల పల్లి గ్రామానికి చెందిన తుమ్మా వీర్రాజమ్మ వినతిపత్రం అందజేశారు.
- తమకు ప్రభుత్వం ఇచ్చిన భూమిని ఆక్రమించుకుని కబ్జాదారులు తమపైనే దాడు చేస్తున్నారని తమ భూమిని విడిపించి ఆదుకోవాలని గుంటూరు జిల్లా తాడేపల్లి బోసుబొమ్మ సెంటర్‌కు చెందిన కొండెపోగు శాంతి వేడుకున్నారు.
- అభివృద్ధి పేరుతో భూమి తీసుకుని డబ్బులు ఇస్తానని చెప్పి ఇవ్వకుండా ముక్కామలకు చెందిన కొప్పిశెట్టి రాంబాబు బెదిరిస్తున్నాడని అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురానికి చెందిన కముజు శ్యామసుందర్‌రావు ఆవేదన వ్యక్తం చేశాడు. అతని నుంచి రావాల్సిన డబ్బును ఇప్పించాలని విన్నవించాడు.
- తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లికి చెందిన తంగెళ్ల వెంకటేశ్వర్లు సమస్యను వివరిస్తూ తమ పూర్వీకుల నుంచి వచ్చిన భూమిని రెవెన్యూ అధికారులు పేర్లు మార్చి ఇబ్బంది పెడు తున్నారని, దాన్ని సరిచేసి తమ భూమి తమకు ఉండేలా చూడాలని వేడుకున్నారు.
- కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి దంపతులు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చారు. సామర్లకోట మండలం మాధవపట్నంలో గోదావరి కాలువ పరివాహక ప్రాంతంలో నిర్మించి న కనకదుర్గ, వెంకటేశ్వర, వినాయక, శ్రీవల్లీ దేవసేన సుబ్రహ్మణేశ్వర స్వామి దేవాలయా లకు సంబంధించి దేవాదాయ ధర్మదాయ చట్ట&లోని సెక్షన్ 43ను అనుసరించి నోటిఫై చేసి ఇద్దరు అర్చకులకు గౌరవ వేతనం, జీతభత్యాలు దేవాదాయ శాఖ నుంచి చెల్లించాలని కోరారు.
- కరోనా, ఎన్నికలు, దసరా సమయాల్లో తమను సిల్క్ వర్కర్లుగా తీసుకుని తరువాత తమకు పనిలేదు పొమ్మని చెబుతున్నారని విజయవాడకు చెందిన మహిళలు పెద్దఎత్తున వచ్చి నేతల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు పనికల్పించి ఆదుకోవాలని కోరారు.
- రాజధాని అభివృద్ధి కోసం తన పింఛన్ డబ్బుల నుంచి కొంత సొమ్మును గుంటూరు జిల్లా కాకుమాను మండలం తెలగాయపాలెంకు చెందిన సాంబశివరావు అందించారు. అలాగే పలువురికి మంత్రి వాసంశెట్టి ఆర్థికసాయం అందించి ఆదుకున్నారు.

## చంద్రబాబు నేతృత్వంలో

# స్వర్ణాంధ్ర ఆవిష్కారం తథ్యం

**- అమరావతి పనుల పున:ప్రారంభంపై మంత్రి సవిత హర్షం**



అమరావతి (చైతన్యరథం): రాజధాని అమరావతి పనుల పున:ప్రారంభంపై రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తంచేశారు. సీఎం చంద్రబాబునాయుడి నేతృత్వంలో స్వర్ణాంధ్ర ఆవిష్కృతం కావడం తథ్యమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రుల కలల రాజధాని అమరావతి అని, దేశ విదేశాల్లో ఉన్న తెలుగు వారంతా రాజధాని నిర్మాణంపై ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో తెలుగు ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ... సీఎం చంద్రబాబు అమరావతి రాజధాని పనుల పున:ప్రారంభానికి చర్యలు తీసుకోవడంతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారిలో ఆనందం నెలకొందన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల ముందు రాజధాని అమరావతిని అద్భుతంగా నిర్మిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, శనివారం రాజధాని పనులకు శ్రీకారం చుట్టార న్నారు. రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ ఎన్డీయే ప్రభుత్వాలు ఉండడంతో రాష్ట్రం లో అభివృద్ధి పనులు పరుగులు పెడు తున్నాయన్నారు. రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.15 వేల కోట్లు ఇవ్వడానికి ముందుకొచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో, రాజధాని నిర్మాణ పనులకు సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టడడంపై మంత్రి హర్షం వ్యక్తం చేస్తూ...ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. మరోవైపు పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.2,800 కోట్లను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. త్వరలోనే పోలవరం పనులు కూడా ప్రారంభం కానున్నాయన్నారు. అమరావతి రాజధాని, పోలవరం పనులు పూర్తయితే ఆంధ్రప్రదేశ్... దేశంలోనే అగ్రస్థానంలో ఉండడం ఖాయమన్నారు. గడిచిన ఐదేళ్ల జగన్ పాలన ఏపీ వాసులకు పీడకలగా మారిందన్నారు. కేవలం బటన్ నొక్కడం తప్ప మరే ఇతర అభివృద్ధి పనులు చేపట్టకుండా, రాష్ట్రాన్ని అథోగతి పాలు చేశారని మండిపడ్డారు. అసమర్థ జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ 30 ఏళ్లు వెనక్కి వెళ్లిందన్నారు. సీఎం చంద్రబాబు మరోసారి అధికారం చేపట్టడం వల్ల ఏపీకి పూర్వవైభవం వచ్చిందన్నారు. అభివృద్ధిని, సంక్షేమానికి జోడు గుర్రాల మాదిరిగా సీఎం చంద్రబాబు పరుగులు తీయి స్తున్నారని మంత్రి సవిత ఆ ప్రకటనలో కొనియాడారు.

## వరద బాధితులకు

# రూ.25 లక్షల సాయం

**- మంత్రి లోకేష్‌కు చెక్కు అందజేసిన వైజాగ్ ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ ప్రతినిధులు**



విశాఖపట్నం (చైతన్యరథం): ఇటీవల సంభవించిన వరద బాధితుల సహాయార్థం దాతలు తమ వంతు సాయాన్ని అందజేస్తూనే ఉన్నారు. వైజాగ్ ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ తరఫున ఆ సంస్థ గౌరవ అధ్యక్షుడు కోయల వెంకటరెడ్డి రూ.25 లక్షల చెక్కును మంత్రి లోకేష్‌కు శనివారం అందజేశారు. విరాళాన్ని అందజేసిన కల్చరల్ సెంటర్ సభ్యులకు లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

చైతన్యరథం

20 సూత్రాల కార్యక్రమం అమలులో..

# స్వర్ణాంధ్ర -2047 విజన్ లక్ష్యం

- కార్యక్రమం అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ ఉద్ఘాటన
- సచివాలయంలో బాధ్యతల స్వీకారం



అమరావతి (చైతన్యరథం): కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్-2047 అమల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రూపొందిస్తున్న స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాల సాధన దిశగా 20 సూత్రాల కార్యక్రమం అమలు చేస్తామని రాష్ట్ర 20 సూత్రాల కార్యక్రమం అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ అన్నారు. శనివారం రాష్ట్ర సచివాలయం లో ఆంధ్రప్రదేశ్ 20సూత్రాల కార్యక్రమం అమలు కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం పాత్రి కేయులతో లంకా దినకర్ మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర బీజేపీ పెద్దల సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశీస్సులతో ఈ బాధ్యతలను చేపట్టామని చెబుతూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. 2047 నాటికి 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా దేశాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోదీ వికసిత్ భారత్-2047 కార్యక్రమాన్ని చేపడితే, 2.40 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్‌ను తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు పనిచేస్తున్నారన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల డబుల్ ఇంజన్ సర్కార్ కృషితో ఈ లక్ష్య సాధనను ఎంతో సునాయాసంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సాధిస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇందుకోసం కేంద్ర ప్రాయోజిక పథకా లను పూర్తిస్థాయిలో వినియోగించుకొనేందుకు ముఖ్య మంత్రి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నార న్నారు. ఈలక్ష్య సాధనకు అనుగుణంగా రాష్ట్రంలో 20 సూత్రాల కార్యక్రమాన్ని అందరి సహకారంతో విజయ వంతంగా అమలుచేసే దిశగా తాను అడుగులు వేస్తు న్నట్లు దినకర్ తెలిపారు.

### మహిళా సాధికారత దిశగా..

దేశంలో ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో మహిళా సాధికారత లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ పనిచేస్తున్నారని.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఇదే ప్రధాన లక్ష్యంగా ముందుకు వెళుతున్నారన్నారు. దేశంలోని నిరుపేద మహిళలందరినీ లక్షాధికారులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో "లక్ పతీ దీదీ" పథకాన్ని అమ లు చేయడంతో పాటు చట్టసభల్లో మహిళా ప్రాతినిధ్యం పెంచాలనే లక్ష్యంతో మహిళలకు మూడో వంతు రిజ ర్వేషన్‌ను వచ్చే ఎన్నికల నుండి అమలు చేసేందుకు కూడా ప్రధాని నిర్ణయంతీసుకున్నారన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో మహిళా సాధికారత సాధనకు ముఖ్యమంత్రి కూడా పలు పథకాలను అమలు చేస్తున్నారని దినకర్ తెలిపారు.

### జల్‌జీవన్ మిషన్‌లో గత ప్రభుత్వ నిర్లక్ష్యం

గత ప్రభుత్వం ఐదేళ్లలో కేంద్ర నిధులను దారి మళ్లి ంచి తమ ఇష్టానుసారం వినియోగించుకోవడం వల్ల కేంద్ర ప్రాయోజిత పథకాలు రాష్ట్రంలో సక్రమంగా అమలు కాలేదన్నారు. 2019 ఆగస్టులో కేంద్రం జల్ జీవన్ మిషన్‌ను ప్రారంభించే సమయంలో దేశ వ్యాప్తంగా 16.75 శాతం గ్రామీణ గృహాలకు కుళాయి కనెక్షన్ ఉంటే అప్పటికే రాష్ట్రంలో 32 శాతం గ్రామీణ గృహాలకు కుళాయి కనెక్షన్లు ఉన్నాయన్నారు. పథకం అమలైన తరువాత 2022 డిసెంబరు నాటికి దేశవ్యా ప్తంగా 70 శాతం గృహాలకు కుళాయి కనెక్షన్లు పెరగ్గా, రాష్ట్రంలో గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కేవలం 35శాతం గృహాలకే కుళాయి కనెక్షన్లను పరిమితమయ్యాయన్నా రు. ఫలితంగా ప్రస్తుత రేట్ల ప్రకారం వ్యయం అధికంగా పెరిగిపోవడం వల్ల గతంలో రూ.26వేల కోట్లతో పూర్తి కావాల్సిన పనులు నేడు రూ.54వేల కోట్లకు పెరిగి పోయాయన్నారు. అయినప్పటికీ ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంతో శ్రద్ధచూపుతూ, అందుకు తగ్గట్టుగా కేంద్రనిధులకు మ్యాచింగ్ నిధులను మంజూరు చేసేం దుకు చర్యలు తీసుకుంటు న్నారని దినకర్ చెప్పారు.

నీతి ఆయోగ్ సుస్థిర అభివృద్ధి సూచికలకు అను గుణంగా రాష్ట్రంలో 20సూత్రాల కార్యక్రమాన్ని అమ లు పర్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని దినకర్ తెలిపారు. కేంద్ర ప్రాయోజిత పథకమైన నేషన ల్ గోకుల్ మిషన్ పథకం కింద రాష్ట్రంలో ఆవు నెయ్యి ఉత్పత్తిని పెద్ద ఎత్తున పెంచాలనే లక్ష్యంతో ఈ మిషన్ అమలుకు, జల్ జీవన్ మిషన్ అమలుకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, తొలుత ఇందుకు సంబంధించిన కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

### దేశంలోనే తొలిసారిగా నైపుణ్య గణన

యువతలో వృత్తినైపుణ్యాన్ని పెంపొందించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెద్ద ఎత్తున మెరుగుపర్చాలనే లక్ష్యంతో రాష్ట్రంలో స్కిల్ సెన్సస్ (నైపుణ్య గణన)ను రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నేతృ త్వంలో చేపట్టారన్నారు. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రం లో చేపట్టిన ఈ వినూత్న గణనవల్ల సరైన వ్యక్తికి సరైన ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయనే ఆశాభావాన్ని దినకర్ వ్యక్తం చేశారు.

### వైసీపీ పాలనలో నత్తనడకన ఇళ్ల నిర్మాణం

రైతుల సంక్షేమం కోసం వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతుధరలు పెంచడమే కాకుండా ఫసల్ భీమా యోజనా పథకాన్ని కేంద్రం ఎంతో సమర్ధవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజల జీవనోపాధికి ఆసరాగా నిలిచేందుకై సామాజిక భద్రతా కార్యక్రమం అమల్లో భాగంగా ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన పథకాన్ని పెద్ద ఎత్తున అమలు చేస్తూ దేశంలో 80కోట్ల మందికి, రాష్ట్రంలో 2.70 కోట్ల మందికి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ఉచితంగా ఆహార ధాన్యాలను పంపిణీ చేస్తున్నారన్నారు. నిరుపేద లకు శాశ్వత గృహవసతి కల్పనకోసం దేశంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజనా పథకాన్ని అమలు చేస్తున్నార న్నారు. ఇప్పటికే ఈ పథకం క్రింద 4 కోట్ల గృహాలను పూర్తి చేశారని, అదనంగా మరో 3కోట్ల గృహాలను మంజూరు చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించిందన్నారు. ఈ పథకం కింద రాష్ట్రానికి అత్యధిక మొత్తంలో 25 లక్షల ను గృహాలను కేంద్రం మంజూరు చేసిందని, అయితే గత ఐదేళ్లలో వాటి నిర్మాణం ఎంతో మందకొడిగా సాగిందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోందన్నారు. ప్రతి గృహాన్ని సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మార్చాలనే లక్ష్యంతో పెద్ద ఎత్తున రాయితీలతో ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకాన్ని కేంద్రం అమలు చేస్తున్నదన్నారు. ఈ పథకం క్రింద ఉత్పత్తి అయ్యే అదనపు విద్యుత్ ద్వారా ఆదా యాన్ని సమకూర్చునే అవకాశాన్ని కూడా ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ పథకాన్ని రాష్ట్రంలో పెద్దఎత్తున ఉపయోగించుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ చూపుతున్నారన్నారు.

---

# క్రీడారంగానికి పూర్వ వైభవం తెస్తాం



- త్వరలో స్పోర్ట్స్ పాలసీలను ప్రకటిస్తాం
- క్రీడారంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు స్పష్టీకరణ

నెల్లూరు(చైతన్యరథం): రాష్ట్రప్రభుత్వం క్రీడారంగం పై ప్రత్యేక దృష్టి సారించిందని, గత ప్రభుత్వంలో నిర్వీర్యమైన క్రీడారంగానికి సీఎం చంద్రబాబు నాయు డు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో పూర్వ వైభవాన్ని తీసుకొస్తామని ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) చైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నా రు. త్వరలోనే స్పోర్ట్స్ పాలసీలను ప్రకటిస్తామన్నారు. నెల్లూరుజిల్లాలోని మొగళ్లపాలెంలో మల్టీపర్పస్ ఇండో ర్ హాలు, నెల్లూరు పట్టణంలోని ఏసీ సుబ్బారెడ్డి ఇం డోర్ స్టేడియం నిర్మాణ పనులను శనివారం ఆయన పరిశీలించారు. తొలుత మల్టీపర్పస్ ఇండోర్ హాలులో జరిగిన పనులను పరిశీలించి డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ అధికారులతో సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న పనుల ను త్వరితగతిన పూర్తిచేయాలని, మరో 15 రోజుల్లో ఇండోర్ హాలును వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. అలాగే సుబ్బారెడ్డి ఇండోర్ స్టేడియంను పరిశీలించి నిర్వహణకు అవసరమైన మౌలిక వసతు లు, సౌకర్యాల కల్పనపై సమీక్షించారు. ఈ సందర్భం గా మీడియాతో రవినాయుడు మాట్లాడుతూ రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నా రు. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పర్యటించి కేవీకేలు, ఇండోర్ స్టేడియంలు, అవుట్‌డోర్ స్టేడియంలు,డీఎస్ఏల పనితీరును పరిశీలిస్తున్నామన్నా రు. క్రీడారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టామన్నారు.2017లో కేంద్ర మాజీమంత్రి వెంకయ్యనాయుడు కోరిక మేరకు అప్పటి టీడీపీ ప్రభు త్వం 150ఎకరాల భూమిని మల్టీపర్పస్ ఇండోర్ హాలు కు కేటాయించిందని,రూ.8కోట్లతో నిర్మాణాలను చేపట్టి 80శాతం పనులను కూడా పూర్తి చేసిందన్నారు. కానీ ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ క్రీడారంగాన్ని నిర్వీర్యం చేసిందని, ఐదేళ్లుగా రాష్ట్రంలోని క్రీడావికాస కేంద్రాల నిర్మాణాలు, స్టేడియాల నిర్మాణాలు నిలిచి పోయాయన్నారు. మళ్లీ టీడీపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిందని,పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసి మరో 15రోజుల్లో మల్టీపర్పస్ ఇండోర్ హాలును విని యోగంలోకి తీసుకొస్తామన్నారు. 2027లో నేషనల్ గేమ్స్‌ను మన రాష్ట్రంలోనే నిర్వహించాలనే దృఢసంక ల్పంతో చంద్రబాబునాయుడు ఉన్నారని, దానికి తగ్గట్టుగానే అంతర్జాతీయ క్రీడాకారులను తయారుచేసే లా క్రీడారంగాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. స్కూల్ స్థాయి నుంచే విద్యార్థులు క్రీడల్లో రాణించాలని విద్యా శాఖమంత్రి నారా లోకేష్ ఆకాంక్షిస్తున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా ఆట స్థలాలులేని 4039 పాఠశాలలను గుర్తించి ఆట స్థలాలు ఏర్పాటుచేసేలా జీవోలను సైతం తీసుకొచ్చారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా పేరుతో రూ.119కోట్లు స్వాహాచేసిందని, క్రీడా రంగాన్ని రాజకీయక్రీడగా మార్చిందన్నారు. కూటమి ప్రభుత్వం మాత్రం క్రీడారంగాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో అనేకమైన స్పోర్ట్స్ పాలసీలు తీసుకొస్తుంద న్నారు. ఇటీవల 53క్రీడలకు సంబంధించిన అసోసి యేషన్లతో సమావేశం నిర్వహించామన్నారు. ఇప్పటికే సీఎం చంద్రబాబు నిర్వహించిన స్పోర్ట్స్ రివ్యూలో పాల్గొ న్నామన్నారు. క్రీడాకారులకు అవసరమైన మౌలిక వస తులు, సౌకర్యాలు కల్పించి దేశం గర్వించదగ్గ క్రీడాకా రులను తయారుచేయడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న కేవీకేలు, ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియంల నిర్మాణాలను త్వరిత గతిన పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా క్రీడా రంగంలో పారిశ్రామికవేత్తలు, ప్రజాప్రతినిధులు, ఔత్సా హికులు, మాజీ క్రీడాకారులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మంత్రి లోకేష్ కూడా క్రీడారంగంలో పీపీపీ విధానాన్ని అమలుచేస్తున్నారని, దాని కారణంగా క్రీడారంగం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.

### సమస్యల పరిష్కారానికి శాప్ కృషి చేయాలి : మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర

క్రీడారంగంలోని సమస్యల పరిష్కారానికి శాప్ కృషి చేయాలని, గత ప్రభుత్వం క్రీడారంగాన్ని పూర్తిగా విస్మరించిందని మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్ పేర్కొన్నారు.

శాప్ చైర్మన్‌గా రవినాయుడుకి సీఎం చంద్రబాబునాయుడు బాధ్యతలు అప్పగించడం సంతో షదాయకమన్నారు. నెల్లూరులో ఉన్న సుబ్బారెడ్డి ఇం డోర్ స్టేడియంలో సమస్యలను పరిష్కరించి స్టేడియం అభివృద్ధికి చర్యలుతీసుకోవాలని కోరారు. అలాగే మల్టీ పర్పస్ ఇండోర్ హాలును కూడా వినియోగంలోకి తీసు కురావాలని శాప్ చైర్మన్‌ను కోరారు.

### వైసీపీకి పబ్లిసిటీ పిచ్చి: కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి

టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి మాట్లాడు తూ గత వైసీపీ ప్రభుత్వం పబ్లిసిటీ పిచ్చితో క్రీడా రం గాన్ని పట్టించుకోలేదని,కేవలం ఎలక్షన్ పబ్లిసిటీ కోసం రూ.119కోట్లను ఆడుదాం ఆంధ్రాపేరుతో దుర్వినియో గం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే క్రీడారంగంపై దృష్టి పెట్టిందన్నారు. గత ఐదేళ్లుగా నిలిచిపోయిన మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం పనులను మళ్లీ ప్రారంభిం చిందని, త్వరలోనే క్రీడాకారులకు వినియోగంలోకి తీసుకొస్తామన్నారు.

### డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అధికారులతో సమీక్ష

క్రీడారంగం అభివృద్ధిపై సీఎం చంద్రబాబు చాలా స్పష్టంగా ఉన్నారని, ఆయన అంచనాలను అందుకునే లా శాప్ అధికారులు, ఉద్యోగులు పనిచేయాలని శాప్ చైర్మన్ రవినాయుడు సూచించారు. డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథా రిటీ కార్యాలయంలో శాప్ ఉద్యోగులు, సిబ్బందితో ఆయన సమీక్షించారు.

నెల్లూరు జిల్లాను స్పోర్ట్స్ హబ్‌గా చూడాలనేది సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. ఈ విషయంలో శాప్ ఉద్యో గులు, అధికారులు ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.అనం తరం క్రీడా వికాస కేంద్రాలు, స్టేడియంలు, స్పోర్ట్స్ విలేజీలు, స్పోర్ట్స్ పాలసీలు, పీపీపీ విధానం, సీఎస్ఆర్ ఫండ్స్‌కు సంబంధించిన అంశాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డీఎస్డీఓ ఆర్కే ఎతిరాజ్, నెల్లూరు నియో జకవర్గ టీడీపీ నాయకులు, కార్య కర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా టీడీపీ

- సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన ఘనత నారా లోకేష్‌దే
- ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టీకరణ



గుంటూరు (చైతన్యరథం): ఈ నెల 26వ తేది నుంచి చేపట్టబోయే తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదు గురించి పార్టీ శ్రేణులతో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం, కార్యకర్తల క్షేమమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని, కార్యకర్తల అభివృద్ధి కోసం నిధి ఏర్పాటు చేసిన తొలి పార్టీ తెలుగుదేశం అని అన్నారు. కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటు చసిన ఘనత నారా లోకేష్ దెందుతుందన్నారు. శనివారం గుంటూరు నగరంలోని 18,19,20 డివిజన్ కు చెందిన క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్ ఛార్జ్ ఇన్చార్జ్‌లతో గళ్ళా మాధవి ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ నెల 26 నుంచి ప్రారంభమయ్యే టీడీపీ సభ్యత్వ నమోదు, ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. పార్టీ శ్రేణులకు సభ్యత్వ నమోదు నిర్వహణపై దిశా నిర్దేశం చేశారు. గతంలో కంటే ఈసారి ఎక్కువ సభ్యత్వాలు చేసి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అగ్రగామిగా నిలిచేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. గతంలో రూ.2 లక్షలుగా ఉన్న భీమాను రూ.5 లక్షలకు పెంచడత జరిగిందని, ఈ ఏడాది నుంచి కొత్తగా జీవితకాల సభ్యత్వాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, చనిపోయిన కార్యకర్తల అంత్యక్రియలకు రూ.10 వేల చొప్పున తక్షణ సాయం అందిస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షులు ఉప్పుతల సాంబ, రాళ్లబండి రామరాజు, తన్నీరు కృష్ణ, రబ్బాని, ముత్తిని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గల్లా

గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 35వ డివిజన్ పట్టాభిపురం మెయిన్ రోడ్డు పెట్రోల్ బంకు వద్ద కార్పొరేటర్ ఈరంటి వర ప్రసాద్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కేంద్రాన్ని ప్రారంభించి, గ్రాడ్యుయేట్ ఓటర్లను అధికంగా చేరే విధంగా ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలనీ, అందరికి సుపరిచితులయిన ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోవెలమూడి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి పనుల పునఃప్రారంభం కూటమి చిత్తశుద్ధికి నిదర్శనం

- కమ్మవారిపాలెం, కనపర్రులో అభివృద్ధి పనులకు ప్రత్తిపాటి శంకుస్థాపన

చిలకలూరిపేట (చైతన్యరథం) సంక్షేమం - అభివృద్ధి మేళవింపుగా ప్రజాపాలన అందిస్తామన్న కూటమి నినాదానికి నిదర్శనమే రాజధాని అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభమని మాజీమంత్రి, తెలుగుదేశంపార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించడంతోనే 5 సంతకాలతో సంక్షేమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు 4 నెలల స్వల్ప వ్యవధిలోనే ఇక్కడ అమరావతి, అక్కడ పోలవరం పనులు ఏకకాలంలో తిరిగి పట్టాలెక్కించడానికి చేస్తున్న కృషిని ప్రతిఒక్కరు హర్షిస్తున్నారని అన్నారు. అమరావతిలోని తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెం వద్ద అమరావతి నిర్మాణ పనులు పునప్రారంభిన సందర్భంగా రాజధాని ప్రాంత రైతులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం తలపెట్టిన పల్లె పండగ-పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా శనివారం చిలకలూరిపేట మండలం కమ్మవారిపాలెం, నాదెండ్ల మండలం కనపర్రులో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శంకుస్థాపన చేశారు. కమ్మవారిపాలెంలో రూ.7.5 లక్షలతో రహదారి, కనపర్రులో రూ.20 లక్షలతో సీసీ రహదారులు, డ్రైన్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేసి శిలాఫలకాలను ఆవిష్కరించారు.



అనంతరం ప్రజలతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ నియోజకవర్గాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికతో పనిచేస్తున్నామన్నారు. గత ఐదేళ్ల అభివృద్ధి కనిపించలేదన్నారు. అమరావతి పనులు తిరిగి ప్రారంభించిన సందర్భంగానే మరో రెండు వారాల్లో పోలవరాన్ని తిరిగి పట్టాలెక్కి స్తామన్న ముఖ్యమంత్రి ప్రకటన రాష్ట్రం మొత్తానికి శుభవార్తగా భావిస్తున్నామన్నారు. రాష్ట్రానికి జీవనాడిగా పోలవరం, ఆర్థికప్రగతికి ఊతంగా అమరావతి పూర్తి చేసిన ముఖ్యమంత్రిగా చంద్ర బాబు, కూటమి ప్రభుత్వం పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతాయన్నారు.

### మంత్రి నారా లోకేష్ సహకారంతో

# 70 మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ



మంగళగిరి (చైతన్యరథం): మానవవనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా తాడేపల్లి పట్టణం, తాడేపల్లి రూరల్ మండలంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 70 మంది మహిళలకు శనివారం ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ చేశారు. 65వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన మహిళలకు టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో కుట్టుమిషన్లు అందజేశారు. మంత్రి నారా లోకేష్ లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నారా లోకేష్‌కు ఎంతో రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ నియోజకవర్గంలో మహిళా సాధికారత కోసం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఉచిత కుట్టు మిషన్ల వల్ల ఎంతో మంది మహిళలు ఉపాధి పొందుతున్నారని అన్నారు. అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల వ్యవధిలోనే కూటమి ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో మంగళగిరి నియోజకవర్గం అభివృద్ధికి ఆమడదూరంలో ఉండిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నియోజకవర్గ ప్రజలకు మంచి రోజులు వచ్చాయన్నారు. అమరావతి రాజధాని పనులు పున:ప్రారంభించడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. మళ్లీ అమరావతికి పూర్వ వైభవం వస్తుందన్నారు. జగన్ గత ఐదేళ్లలో అమరావతికి ఎన్నో అడ్డంకులు సృష్టించారని అన్నారు. రాజధాని ప్రాంత మహిళా రైతులు చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి, నియోజకవర్గ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, తాడేపల్లి పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ కొయ్యగూర మహాలక్ష్మి, తాడేపల్లి పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు అన్నే కుసుమ, మాజీ కౌన్సిలర్ కాటాబత్తుని నిర్మల, ట్రైనర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్న సీఎం చంద్రబాబు

- విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ స్పష్టీకరణ

విజయవాడ, చైతన్యరథం: రాష్ట్రాన్ని అభివృద్ధి అభివృద్ధిపథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి మనమంతా అండగా ఉండాలని విజయవాడతూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 8వ డివిజన్ ఎస్.బి.ఐ కాలనీ అచార్య రంగా నగర్‌లో సుమారు 12 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో తీర్చిదిద్దిన పార్కును ఎమ్మెల్యే గద్దె శనివారం ఉదయం ప్రారంభించారు. డివిజన్‌లో అనారోగ్యానికి గురైన తెలుగుదేశం పార్టీ నాయకుడు బొద్దూరు వీరారెడ్డికి వైద్యఖర్చుల నిమితం ఎమ్మెల్యే 20 వేల రూపాయల సొంత నిధులను అందచేశారు. సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇసుకను సాధ్యమైనంత తక్కువ ధరకు నిర్మాణదారులకు అందచేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. వైఎస్.జగన్మోహన్రెడ్డి మాత్రం ఇసుకను చంద్రబాబు దోచేస్తున్నారని అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ పాలనలో ఇసుకను ఆ పార్టీ నాయకులు దోచుకుని పక్క రాష్ట్రాలకు తరలించుపోయారని, దాని వల్ల మన రాష్ట్రంలోని నిర్మాణ రంగంలోని కార్మికులకు పనులు లేక అల్లాడిపోయారని అన్నారు. సీనరేజీను తీసివేసి లారీలో ఎంత పడితే అంత ఇసుకను తీసుకువెళ్ళేందుకు అవకాశం కల్పించామన్నారు. భవన నిర్మాణాలు జరిగితే కార్మికులకు ఉపాధి లభిస్తుందన్నారు. నగరంలో భవన నిర్మాణాలతో పాటుగా అమరావతిలో నిర్మాణాలు కూడా వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.

అనంతరం కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి మాట్లాడుతూ 8వ డివిజన్ ఆచార్య రంగా నగర్‌లో పార్కును ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. పార్కును ఉపయోగంలోకి తీసుకువచ్చినందుకు ఎమ్మెల్యే గద్దె రామమోహన్, ఎంపీ కేశినేని శివనాథ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అంటేనే అభివృద్ధి, సంక్షేమం అని అన్నారు. స్థానికులు తెలియజేసిన సమస్యలను కూడా సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో లింగా కృష్ణశంకర్, వీరపనేని అరుణ, మల్లెల రామకృష్ణ, చెన్నుపాటి రామారావు, వల్లభనేని ప్రసాద్, అక్కినేని ప్రభాకరరావు, అట్లూరి శ్రీనివాసరావు, వీరవల్లి సత్యనారాయణ, సూరపనేని వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఇక గిరిజనులకు మంచి రోజులు

- గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్రం నుంచి భారీగా నిధులు
- చంద్రబాబు సారథ్యంలో అభివృద్ధిపథంలో రాష్ట్ర గిరిజనులు
- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు కొండారెడ్డి నరహరి వరప్రసాద్



అమరావతి, చైతన్యరథం: రాష్ట్రంలో గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తున్నదని, చంద్రబాబు సారథ్యంలో గిరిజనులు అగ్రపథాన నిలవనున్నారని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు డాక్టర్ కొండారెడ్డి నరసింహరి వరప్రసాద్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి బాటలో పరుగులు పెట్టించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 275 ప్రకారం గిరిజన ఆవాసాలలో విద్య, వైద్య, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి ప్రతి ఏటా కేంద్ర ప్రభుత్వం నిధులను విడుదల చేస్తుందని అన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రతి ఏటా కేంద్ర ప్రభుత్వం సుమారు రూ.35 కోట్ల నిధులను విడుదల చేసినా.. గిరిజన ద్రోహి జగన్ రెడ్డి తన స్వప్రయోజనాల నిమిత్తం వాటిని పక్కదోవ పట్టించి గిరిజనాభివృద్ధిని పూర్తిగా విచ్ఛిన్నం చేశాడని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలతో ఈ ఏడాది కేంద్రం ఏకంగా రూ.154 కోట్ల రూపాయల నిధులను గిరిజన గ్రామాలకు మంజూరు చేయడం చంద్రబాబు సమర్థతను చాటి చెబుతున్నాయన్నారు. ఆ నిధులతో ప్రభుత్వం గిరిజన గూడేల్లో రోడ్లు, కల్వర్టులు, హై లెవెల్ వంతెనలు, కాజ్‌వేలు, కమ్యూనిటీ హాళ్ళు, వైద్య భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, యువతకు నైపుణ్యతను పెంపొందించే స్వయం ఉపాధి సెంటర్లు, విద్యా కేంద్రాలు తదితర మౌలిక వసతులను సమకూర్చడానికి ఖర్చు చేయనున్నారని తెలిపారు. గిరిజనుల ఉపాధి అవకాశాలను మెరుగుపరచడానికి జీడిపప్పు ప్రాసెసింగ్ యూనిట్లు, కాఫీ గింజల ప్రాసెసింగ్ కేంద్రాలు, రబ్బర్ ప్లాంట్లకు గ్రాంట్లు సమకూర్చి ఉపాధి అవకాశాలను మెరుగుపరచనున్నారు. చంద్రబాబు నాయుడు ఆదేశాలతో గిరిజన గ్రామాలు సమూలంగా మారిపోనున్నాయని నరహరి ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు.

చైతన్యరథం

# మైలవరం సమగ్రాభివృద్ధికి సుస్థిర ప్రణాళికలు

◆ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ స్పష్టీకరణ

◆ సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ

మైలవరం, చైతన్యరథం: మైలవరం నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి సుస్థిర ప్రణాళికలు రూపొందించినట్లు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ఈలప్రోలులో శనివారం పల్లెపండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలో 320 మీటర్ల పొడవునా 2 రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎంపవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రంలో అన్ని గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగానే జనవరి నెలలో తల్లికి వందనం, మార్చి నెలలో అన్నదాత సుఖీభవ వంటి పథకాలను కూడా అమలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించడం సీఎం చంద్రబాబుకే సాధ్యమన్నారు.

**'పల్లెపండుగ' రహదారుల అభివృద్ధికి భూమిపూజ**

ఇబ్రహీంపట్నం మండలంలోని వివిధ గ్రామాల్లో 6,480 మీటర్ల పొడవునా 57 రహదారుల నిర్మాణానికి రూ.5.20 కోట్ల నిధులను జాతీయ



గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి కేటాయించినట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. దాములూరు గ్రామంలో శనివారం నిర్వహించిన పల్లెపండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాలుగు రహదారుల నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. రూ.2కోట్లతో దాములూరు నుంచి చెవిటికల్లు క్రాస్‌రోడ్ అభివృద్ధికి భూమిపూజ చేశారు.

అనంతరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, చిలుకూరులో 290 మీటర్ల పొడవునా 1 రహదారి నిర్మాణానికి రూ.20 లక్షలు, దాములూరులో 473 మీటర్ల పొడవునా 4 రహదారులకు నిర్మాణానికి రూ.30 లక్షలు, ఈలప్రోలు 320 మీటర్ల పొడవునా 2 రహదారులకు నిర్మాణానికి రూ.30 లక్షలు, గుంటుపల్లిలో 2290 మీటర్ల పొడవునా 19 రహదారుల నిర్మాణానికి రూ.1.65 కోట్లు, జూపూడి 700 మీటర్ల పొడవునా 6 రహదారుల నిర్మాణానికి రూ.55 లక్షలు, కాచవరంలో 300 మీటర్ల పొడవునా 2 రహదారుల నిర్మాణానికి రూ.30 లక్షలు, కేతనకొండలో 429 మీటర్ల పొడవునా 7 రహదారుల నిర్మాణానికి రూ.45.50 లక్షలు, కొటికలపూడిలో 485 మీటర్ల పొడవునా 6 రహదారుల నిర్మాణానికి రూ.45 లక్షలు, మూలపాడులో 765 మీటర్ల పొడవునా 6 రహదారుల నిర్మాణానికి రూ.75 లక్షలు, తుమ్మలపాలెంలో 428 మీటర్ల పొడవునా 4 రహదారులకు నిర్మాణానికి రూ.25.40 లక్షలు మంజూరు చేసినట్లు వెల్లడించారు.

రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఎమ్మెల్యే ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థులకు ఎన్.సి.సి 'ఏ' సర్టిఫికెట్ల అందజేత**

ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్.సి.సి శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న విద్యార్థులకు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు, మైలవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ) , నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్.సి.సి) 'ఏ' ధ్రువీకరణ పత్రాలను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు ఎన్.సి.సి క్యాడెట్లను ప్రత్యేకంగా అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ శిక్షణ స్ఫూర్తితో దేశానికి సేవలు అందించాలన్నారు. వారు ఉజ్వల భవిష్యత్తుతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు ఎన్.సి.సి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను అభినందించారు.

# పల్లె పండుగతో గ్రామాలకు మహర్దశ

◆ నందిగామ ఎమ్మెల్యే సౌమ్య స్పష్టీకరణ

నందిగామ, చైతన్యరథం: పంచాయతీలో ప్రతి గ్రామం అభివృద్ధి చెంది, ప్రజల ఆర్థిక స్థితిగతులు మెరుగుపర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా శనివారం నందిగామ నియోజకవర్గం వీరులపాడు మండలం పెద్దాపురం,



జయంతి, చౌటపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమాలను చేపట్టారు. పెద్దాపురంలో రూ.30 లక్షలు, జయంతిలో రూ.50 లక్షలు చౌటపల్లిలో రూ.20 లక్షల నిధులతో భూమి పూజ కార్యక్రమాలకు అధికారులు కూటమినేతలతో కలిసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలుగుదేశం అధికారంలో ఉన్న కాలంలోనే పల్లెల అభివృద్ధికి చంద్రన్న బాట ద్వారా అనేక రహదారుల నిర్మాణం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వానికి బాధ్యతలు వచ్చిన తర్వాత గ్రామాలు అభివృద్ధి దిశగా పయనిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా పల్లెలలో మౌలిక సదుపాయాల కల్పనకు, గ్రామపంచాయతీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటుందని వివరించారు. అనంతరం వైఎస్ఆర్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి విచ్చేసిన గ్రామ సర్పంచ్ పల్లెపోగు పుల్లయ్యకు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

# ఐదేళ్లుగా అభివృద్ధికి పట్టిన గ్రహణం వీడింది

◆ పల్లెలకు పండుగ వచ్చింది..
అభివృద్ధికి అడుగులు పడ్డాయి

◆ ధర్మవరం అభివృద్ధికి
కట్టుబడిన మంత్రి సత్యకుమార్

◆ పల్లె పండుగ కార్యక్రమంలో
టీడీపీ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్



ధర్మవరం (చైతన్యరథం): గత ఐదేళ్లుగా రాష్ట్రంలో అభివృద్ధికి పట్టిన గ్రహణం వీడిందని.. ఇప్పుడిప్పుడే పల్లెల్లో అభివృద్ధికి అడుగులు పడుతున్నాయని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. బత్తలపల్లి మండలం మాల్యవంతం గ్రామంలో జరిగిన పల్లె పండుగ కార్యక్రమంలో ఆయన మంత్రి సత్యకుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ముందుగా గ్రామానికి వచ్చిన సత్యకుమార్, శ్రీరామ్‌కు ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం సీసీ రోడ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ గతంలో ఎక్కడ చూసినా గుంతలు పడిన రోడ్లతో ప్రజలు నరకం చూశారన్నారు. కనీసం కొన్ని గ్రామాల్లో రోడ్లు చూసి వివాహానికి వధువునిచ్చేందుకు కూడా వెనుకడుగు వేశారన్నారు. ఇలాంటి పరిస్థితి నుంచి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి నాలుగు నెలల్లోనే రోడ్లకు మోక్షం వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో 13వేల 326 గ్రామసభల్లో, 4వేల 5వందల కోట్ల అంచనాలతో 30వేల పనులకు శ్రీకారం చుట్టారన్నారు. ముందుగా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి.. ఏ పనులు చేపట్టాలి, ఎలాంటి అభివృద్ధి జరగాలన్నదే ప్రజలే నిర్ణయించే విధంగా మార్పు తీసుకొచ్చారన్నారు. గ్రామ సభల్లో తీర్మానం చేసిన తరువాతనే పనులు జరుగుతున్నాయన్నారు. గ్రామాల అభివృద్ధి జరిగినప్పుడే దేశం అభివృద్ధి చెందినట్టవుతుందన్నారు. ధర్మవరం నియోజకవర్గాన్ని మన మనిషిగా మంత్రి సత్యకుమార్ అభివృద్ధి చేస్తారని శ్రీరామ్ అన్నారు. మరోవైపు మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఒక ఏపీలో మాత్రమే పల్లె పండుగలు జరుగుతున్నాయన్నారు. పండుగలు వస్తుంటాయి.. పోతుంటాయి.. కానీ గ్రామాలకు నిజమైన పండుగ ఇప్పుడే వచ్చిందన్నారు. ధర్మవరానికి నేను ఎమ్మెల్యేని, మంత్రిని కాదని.. ఇక్కడి కుటుంబ సభ్యుడినని అన్నారు. ఎక్కడి నుంచో వచ్చిన నన్ను కేవలం 39రోజుల్లోనే ఆదరించి.. గెలిపించారన్నారు. ఇక్కడి ప్రజలు, పరిటాల శ్రీరామ్ సహకారం మరువలేనని.. వారి సహకారంతోనే ధర్మవరాన్ని అభివృద్ధి చేస్తానని సత్యకుమార్ అన్నారు.



# ఇక అభివృద్ధిపైనే దృష్టి

◆ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్పష్టీకరణ

గన్నవరం (చైతన్యరథం): పల్లె పండుగతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని గన్నవరం నియోజకవర్గం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. శనివారం గన్నవరం నియోజకవర్గం ఉంగుటూరు మండలంలోని తేలప్రోలు గ్రామంలో 40 లక్షల వ్యయం తో 600 మీటర్ల సీసీ రోడ్డు కు , బాపులపాడు మండలం వేలేరు గ్రామంలో రూ.72 లక్షల వ్యయంతో మూడు సిసి రోడ్లకు , మడిచర్ల గ్రామంలో రూ.80 లక్షల వ్యయంతో రెండు సిసి రోడ్లకు , బిలనపల్లి గ్రామంలో రూ.13 లక్షల వ్యయంతో 220 మీటర్ల సిసి రోడ్డుకు , కొత్తపల్లి గ్రామంలో రూ.26 లక్షల వ్యయంతో రెండు సిసి రోడ్ల కు , మల్లవల్లి గ్రామంలో రూ.34.5 లక్షల వ్యయంతో రెండు సిసి రోడ్లకు , రామన్నగూడెం లో రూ.26 లక్షల వ్యయంతో రెండు సిసి రోడ్లకు , రేమల్లె గ్రామంలో రూ.44 లక్షల వ్యయంతో రెండు సిసి రోడ్లకు , ఎస్ఎన్ పురం లో రూ.4 లక్షల వ్యయంతో ఒక సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే యార్లగడ్డ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపనలు చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల పాలన కు ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వ పాలన కు చాలా తేడా ఉందనీ అన్నారు . గత వైసిపి ప్రభుత్వం అభివృద్ధి నీ గాలికి వదిలేసి సంక్షేమం పేరుతో బటన్లు నొక్కేందుకే పరిమితమైందని విమర్శించారు. గత పాలకుల అసమర్థ పాలన కారణం గా రాష్ట్రం అణగారిన ఆంధ్రప్రదేశ్ గా మారిందని అన్నారు . రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా రాబోయే రోజుల్లో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని స్పష్టం చేశారు .రామవరప్పాడు , ఎనికెపాడు ల వద్ద వంతెన నిర్మాణాలకు డిపియర్ లు ముఖ్యమంత్రి కి ఇచ్చినట్లు వెల్లడించారు. పోలవరం ఏలూరు కాలువ అనుసంధానం కు సంబంధించి టీడీపీ ప్రభుత్వం శాంక్షన్ చేసిన గత ప్రభుత్వం లో కార్య రూపం దాల్చని పరిస్థితి నెలకొందని చెప్పారు . గత పాలకుల తప్పిదాల వల్లే సమస్యలు వస్తున్నాయనీ అన్నారు . రానున్న రోజుల్లో మల్లవల్లి పారిశ్రామిక వాడ పూర్తి స్థాయిలో అభివృద్ధి జరగనుందనీ...426 మంది పారిశ్రామికవేత్తలకు పాత ధరకే ప్రభుత్వం భూములు కేటాయించారనీ పేర్కొన్నారు .18 నుండి 24 నెలల్లో పరిశ్రమ స్థాపించకపోతే ఇచ్చిన భూములను వెనక్కి తీసుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు .త్వరలో అశోక్ లేలాండ్ కంపెనీ ప్రారంభం అవునందనీ ...యువత కు పెద్ద స్థాయిలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు . మోడల్ నియోజక వర్గం గా గన్నవరం నియోజకవర్గాన్ని చేసి తీరుతా పునరుద్ఘాటించారు . ఇది రాజకీయాలు చేయాల్సిన సమయం కాదనీ....అభివృద్ధి చేయాల్సిన సమయం అని స్పటం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన గన్నవరం నియోజకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ , నియోజకవర్గ పరిశీలకులు వద్రాని హరిబాబు , నాయకులు ఆళ్ల గోపాలకృష్ణ , పుట్ట సురేష్ , వేములపల్లి శ్రీనివాసరావు , మూల్పూరి సాయి కళ్యాణి ,చిరుమల్లిళ్ళ సూర్యం , దేవినేని సత్యనారాయణ , మోటూరు శ్రీనివాసరావు , పిడికిటి రాంబాబు , దుర్గారావు , ఇశ్రాయేలు , ఆవిర్నేని సోమేశ్వరరావు , రాంబాబు రామకృష్ణ , వెంకటేశ్వరరావు , కృష్ణాజి ,ధర్మరాజు ,కృష్ణారావు శ్రీనివాసరావు ,మందాడ ప్రసాద్ , రంగమణి , మొవ్వ వేణుగోపాల్ తుమ్మల దశరథ రామయ్య బెజవాడ వెంకట కృష్ణారావు , శ్రీనివాసరావు , విజయానంద్ కలపాల రాధాకృష్ణ , సుధాకర్ పాల్గొన్నారు.

చైతన్యరథం

# పల్లె పండుగతో గ్రామాల్లో అభివృద్ధి పనులు

**◆ఐదేళ్ల పాటు కనీస వసతులకు నోచుకోని పల్లెలకు మహర్దశ**

**◆కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి స్పష్టీకరణ**



కోవూరు, చైతన్యరథం: ఐదేళ్లపాటు అభివృద్ధి ఆనవాళ్లే లేని పల్లెటూళ్లు పల్లె పండుగ కార్యక్రమంతో ప్రగతి పథంలో దూసుకుపోతున్నాయని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అన్నారు. నెల్లూరు జిల్లా విడవలూరు మండలంలోని ఇందిరానగర్, వావిళ్ళ గ్రామాలలో 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్లకు ఎమ్మెల్యే శంఖుస్థాన చేసి శిలా ఫలకాలు ఆవిష్కరించారు. మండల పరిధిలో రూ.82 లక్షల వ్యయంతో తలపెట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు విడవలూరుకు విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి జోరు వానను సైతం లెక్క చేయకుండా జనం ఎదురేగి స్వాగతం పలికారు. స్థానిక సమస్యలపై పలువురు వినతిపత్రాలు సమర్పించారు. శంఖుస్థాపన అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి ఫలాలు గ్రామ స్థాయికి చేర్చాన్న ఆశయంతో ప్రభుత్వం పల్లెపండుగ కార్యక్రమానికి రూపకల్పన చేసిందన్నారు. ఓ వైపు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తూనే మరోవైపు గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రతి గ్రామంలో రోడ్లు, డ్రైన్లు లాంటి మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పంచాయతీ రాజ్ శాఖా మంత్రి పవన్ కళ్యాణ్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. దశలవారీగా రానున్న ఐదేళ్లలో ప్రతి గ్రామం సమగ్రాభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తానన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని సాగునీటి కాలువలలో విపిఆర్ ఫౌండేషన్ సహకారంతో పూడిక తీసే కార్యక్రమం చేపట్టినందుకు విడవలూరు మండల రైతాంగం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి కృతజ్ఞతలు తెలియచేసారు. ఎడతెరిపి లేకుండా పడుతున్న వర్షాల కారణంగా ఎక్కడైనా రోడ్లు, కాలువలకు గండ్లు పడి ప్రజలు అసౌకర్యానికి గురికాకుండా రెవెన్యూ, పంచాయతీరాజ్, ఇరిగేషన్ అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితులలో అవసరమైతే విపిఆర్ ఫౌండేషన్‌కు చెందిన ప్రొక్లైన్ వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. గత ఐదేళ్లుగా మౌలిక సదుపాయాల ఊసే లేని గ్రామాలలో దాదాపు 4500 కోట్ల వ్యయంతో రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల అభివృద్ధి పనులు చేస్తున్న ఘనత చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానిదేనన్నారు. అభివృద్ధి పనులకు సంబంధించి తొలి దశలో భాగస్వామ్యం దక్కని గ్రామాలను గుర్తించి మలిదశలో మౌలిక సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. ఉచిత ఇసుక, సూపర్ సిక్స్, బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ లాంటి ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీ అమలు దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. దీపావళి నుండి అక్క చెల్లెమ్మలకు ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో విడవలూరు తహసీల్దార్ కె చంద్రశేఖర్, టీడీపీ మండల అధ్యక్షులు చెముకుల శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి చెముకుల కృష్ణ చైతన్య, టిడిపి యువ నాయకులు వంశీ కృష్ణారెడ్డి, మండల నాయకులు ఆవుల వాసు, టిడిపి మండల ఇన్‌చార్జ్ ఆదపాల శ్రీధర్‌రెడ్డి, వావిళ్ళ ఎంపిటిసి హరిరెడ్డి, జనసేన నాయకులు గుడి హరి కుమార్ రెడ్డి, శ్రీనాథ్ యాదవ్, చప్పిడి శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాటి మెగా ఉద్యోగ మేళాలో 862 మందికి ఉద్యోగాలు



చిలకలూరిపేట (చైతన్యరథం): యువత, నిరుద్యోగుల కోసం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన వచ్చిందని, 862మందికి ఉద్యోగాలు లభించాయని ప్రకటించారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారి పెద్ద ఎత్తున నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం 2,427 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. వారిలో 472 మంది నేరుగా ఎంపికయ్యారని, మరో 390 మందిని షార్ట్ లిస్ట్ చేశారన్నారు. మొత్తం మీద రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిలో దాదాపు 30 శాతం మంది ఎంపికయ్యారని చెప్పడానికి చాలా సంతోషంగా ఉందన్నారాయన. చిలకలూరిపేటలోని ప్రత్తిపాటి గార్డెన్స్‌లో శనివారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిరుద్యోగులు, యువత నుంచి విశేష స్పందన లభించింది. టెక్ మహీంద్ర, టెలీపర్ఫామెన్స్, సదర్లాండ్, యాక్సిస్ ఎన్‌ఐబిటీ, టాటా స్త్రైవ్, రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ లిమిటెడ్, టాటా ట్రెంట్ లిమిటెడ్, పేటీఎం, ఎస్‌డీపీ గ్లోబల్ సర్వీసెస్, టీమ్ లీజ్ సర్వీసెస్, హీరో(ఎంఎంఎస్), డైకిన్, హెటిరో ల్యాబ్స్ లిమిటెడ్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఎంపవర్‌మెంట్ సర్వీసెస్, ఫోన్‌పే, అపోలో ఫార్మసీస్ లిమిటెడ్, మెడ్‌ప్లస్, ముత్తూట్ గ్రూప్, ఎంఆర్‌ఎఫ్ టైర్స్ సహా మొత్తం 36 సంస్థలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా స్పాట్‌లోనే ఎంపికైన 472 మందికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి నియామక పత్రాలు అందజేశారు. మొత్తంగా ఉద్యోగ మేళాలో కొలువులు సాధించిన అందరికీ అభినందలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో చదువులు లేనివారు ఎంతో ఉన్నతస్థాయికి చేరారని, ఆంగ్ల భాషపై పట్టులేనివారు కూడా శిక్షణ తీసుకుంటే ఉద్యోగం సాధించడం సులభమని సూచించారు. ఇప్పుడు మొబైల్‌లోనే ఎన్నో భాషలు నేర్చుకునే అవకాశ ం ఉందన్నారు. ఈ సానుకూలాంశాలను యువత వినియోగించుకోవాలని సూచించారు. ఈ ఐదేళ్లలో మొత్తం 20 లక్షలమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కూటమి ప్రభుత్వ ం లక్ష్యంగా పెట్టుకుందన్నారాయన. అలానే ఇంటికో పారిశ్రామికవేత్తను తయారుచేసేందుకు విధానాలు తీసుకొస్తున్నట్లు సీఎం చంద్రబాబు చాలా స్పష్టంగా చెప్పారన్నారు. ఇదే సమయం లో ఉద్యోగ మేళాలో ఎంపికకాని వారి కోసం ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పీఎంఈజీపీ) కింద రుణ మేళాలు పెట్టి రూ.10 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు 2 శాతం వడ్డీ, 30 శాతం రాయితీపై అందిస్తామన్నారు. పీఎంఈజీపీ కింద 12 పథకాలు ఉన్నాయని, నిరుద్యో గులు వాటిల్లో దేన్ని ఎంచుకున్నా సెక్యూరిటీ లేకుండా రూ.10 లక్షలు, సెక్యూరిటీతో రూ.40 లక్షల వరకు రుణాలు ఇస్తున్నారన్నారు. ఇంటికో పారిశ్రామికవేత్త పథకంలో భాగంగా ప్రతి నియోజక వర్గంలో పారిశ్రామిక పార్కు పెట్టమని ముఖ్యమంత్రి చెప్పారన్నారు. ఆ పార్కుకు స్థానిక ఎమ్మెల్యేనే ఛైర్మన్‌గా ఉండాలని స్పష్టం చేశారన్నారు. పీఎంఈజీపీ కింద రుణాలు తీసుకుని ఈ పారిశ్రామిక పార్కుల్లో వ్యాపారాలు నడుపుకోవచ్చన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, రుణాల సాయంతో యువత పట్టుదలతో కష్టపడి ఎంచుకున్న రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు .



## గ్రామాల అభివృద్ధే ఎన్డీయే కూటమి లక్ష్యం

**◆ఎమ్మెల్యే ముత్తుముల స్పష్టీకరణ**

**◆కొమరోలులో రూ. 80 లక్షలతో సీసీ రోడ్లకు శంకుస్థాపన**

గిద్దలూరు, చైతన్యరథం: గ్రామాలను అభివృద్ధి చేయటమే ఎన్డీయే కూటమి లక్ష్యమని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. పల్లె పండుగ - ప్రగతికి అండగా పంచాయతీ వారోత్సవాలలో భాగంగా కొమరోలు గ్రామంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి రూ. 80 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల మాట్లాడుతూ గ్రామాలలో ప్రగతిని సాధించినపుడే పల్లె పండుగ అని, ఆ దిశగా గ్రామాల్లో అన్ని సదుపాయలను కల్పించేందుకు, పేద ప్రజలకు మేలు చేసేందుకు ఎన్డీయే ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మస్తాన్‌రావు, డీఈ సుబ్బారెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ వీరయ్య, డిప్యూటీ తహసీల్దార్ వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ ముత్తుముల సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి బిజ్జాల తిరుమల రెడ్డి, గోడి ఓబుల రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి, శ్రీనివాస చౌదరి, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వైసీపీ హయాంలో ఇసుక, మద్యం దోపిడీ

**◆చంద్రబాబు పాలనలో ఇసుక సీనరేజ్ రద్దు**

**◆పల్లె పండుగతో గ్రామాల అభివృద్ధి**

**◆టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్**



అమరావతి, చైతన్యరథం: గత వైసీపీ హయాంలో ఇసుక, మద్యంను వైసీపీ నేతలు యథేచ్ఛగా దోపిడీ చేశారని, లారీ ఇసుక రూ.40 వేలకు అమ్మి ప్రజల సొమ్మును దోచుకున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ దుయ్యబట్టారు. అమరావతిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇసుకను ప్రజలకు స్వేచ్ఛగా అందే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఇసుకపై చంద్రబాబు సీనరేజ్ రద్దు చేయడం హర్షనీయమని అన్నారు. రాష్ట్రంలో ఇసుక, మద్యం జోలికి టీడీపీ నేతలు వెళ్లవద్దని చంద్రబాబు చెప్పటాన్ని వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. గత ఐదేళ్లు రాష్ట్రాన్ని జగన్ సర్వనాశనం చేశారని, రైతులను పోలీసులతో కొట్టించి అక్రమ కేసులు పెట్టారని ఆయన విమర్శించారు. అమరావతిలో రోడ్లను తవ్వి మట్టిని దొంగలించారని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక చంద్రబాబు చొరవ తీసుకుని రైతులకు కౌలు ఇస్తున్నారని తెలిపారు. అమరావతి రాజధాని పనులు అతివేగంగా పూర్తిచేసేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. అమరావతి రైతులకు చంద్రబాబు అండగా నిలిచారని ఆయన తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక ఆంధ్రప్రదేశ్ అంతటా అభివృద్ధి పనులు పరుగులు తీస్తున్నాయని ఆయన అన్నారు. జగన్ పాలనలో కల్తీ మద్యం తాగి ఎంతో మంది చనిపోయారని ఆయన విమర్శించారు. జగన్ ఐదేళ్లలో మాఫియాలను ప్రోత్సహించారని, రాష్ట్రాన్ని రావణాకాష్టంగా మార్చాడని ఆయన విమర్శించారు. వరద బాధితులకు సహాయం అందించడంలో చంద్రబాబు పది రోజులు నిద్రహారాలు మాని బాధితులకు సహాయం అందేలా సహాయ చర్యల్లో పాల్గొన్నారని ఆయన తెలిపారు. వరద బాధితులకు జగన్ ఒక్క పైసా కూడా ఇవ్వకుండా కోటి రూపాయలు ఇచ్చానని చెప్పటం దుర్మార్గమన్నారు. కోటి రూపాయలు ఎక్కడా ? ఎవరికిచ్చారో జగన్ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు . తమ ప్రభుత్వంపై వైసిపి విష ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. వరదల్లో కొవ్వొత్తులకు, అగ్గిపెట్టెలకు 23 కోట్లు ఖర్చు అయిందని కుటమి ప్రభుత్వం పై వైసీపీ విష ప్రచారం చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో పల్లె పండుగ నిధులతో గ్రామాల్లో నాలుగు వేల ఐదు వందల కోట్లతో 30 వేల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు.

